జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

MAM (మెంబర్‌షిప్ అడ్వకేట్స్ మీడియా) సహకారంతో బహుజన రాజ్యాధికారం సాధిద్దాం

శివ భాగ్య రావు బహుజన IRS-VRS నేషనల్ కన్వీనర్

పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి

సంపుటి 15 సంచిక 110 విశాఖపట్నం | మంగళవారం 27 డిసెంబరు 2022 | 8 పేజీలు | వెల : 5.00

# రేపు ప్రధానితో భేటీ కానున్న జగన్..?

అమరావతి: భారత ప్రధాని నరేంద్ర మోదీని కలిసేందుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్ రెడ్డి ఈ నెల 28న దేశ రాజధానికి వెళ్లనున్నారు. డిసెంబర్ 5న ఢిల్లీలో ఏర్పాటు చేసిన జీ20 సన్నాహక కార్యక్రమంలో దేశంలోని ప్రముఖ నాయకులతో పాటు సీఎం జగన్ కూడా ప్రధాని మోదీని కలిశారు. ఆ కార్యక్రమం జరిగిన నెలలోపులోనే ప్రధానిని కలిసేందుకు జగన్ ఢిల్లీ వెళ్లడంపై సర్వత్రా చర్చనీయాంశమయింది. అయితే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కార్యాలయం 28న ప్రధానితో జగన్ సమావేశాన్ని అధికారికంగా ధృవీకరించనప్పటికీ, ఇది నిజమేనంటూ వైసీపీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ మేరకు ఆయన మంగళవారం సాయంత్రం గన్నవరం ఎయిర్ పోర్ట్ నుండి ప్రత్యేక విమానంలో సీఎం జగన్ ఢిల్లీకి వెళ్లి, బుధవారం ప్రధాని నరేంద్ర మోదీతో జగన్ సమావేశం కానున్నారు. ముఖ్యమంత్రి ప్రస్తుతం తన సొంత జిల్లాలో ప్రభుత్వ కార్యక్రమాలతో పాటు క్రిస్మస్ ప్రార్థన సేవల్లో పాల్గొంటున్నారు. అయితే సీఎం

## పాలనా - రాజకీయ వ్యవహారాలే అజెండా..



జగన్ ఈ సమావేశం నేపథ్యంలో ప్రధానితో పలు అంశాలపై చర్చిస్తారని సమాచారం. అందులో భాగంగానే 2023 జనవరి రెండు లేదా మూడో వారంలో ప్రణాళికాబద్ధంగా కడప స్టీల్ ప్లాంట్‌కు శంకుస్థాపన చేయాలని ప్రధానిని ముఖ్యమంత్రి కోరతారు. కడప ఉక్కు కర్మాగారం 2014 రాష్ట్ర విభజన చట్టంలో భాగమైనప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం దీనిని చొరవగా స్వీకరించింది. రూ.8,800 కోట్లతో నిర్మించే కడప ఉక్కు కర్మాగారాన్ని ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం జిందాల్ గ్రూపునకు ఇచ్చింది. రాయమపట్నంలో స్టీల్ ప్లాంట్, ఓడరేవుకు నిధులు మంజూరు చేయాలన్న తన అభ్యర్థనను కూడా ముఖ్యమంత్రి మళ్లీ సమర్పించే అవకాశం ఉందని విశ్వసనీయ వర్గాల నుంచి అందిన సమాచారం. అదే విధంగా ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలకు ఇంకా 15 నెలల సమయం ఉన్నందున, ఇద్దరు నేతలు ఏదో ఒక రాజకీయ చర్చలో నిమగ్నమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి.

**కేంద్రమంత్రులతోనూ భేటీ..?**

సీఎం జగన్ ఢిల్లీ పర్యటనలో భాగంగా పలువురు కేంద్రమంత్రులతో సీఎం జగన్ భేటీ అయ్యే అవకాశం ఉన్నట్టు తెలుస్తుంది. అయితే మంత్రుల అపాయింట్‌మెంట్స్ ప్రకారం వారికి కుదిరిన సమయంలో జగన్ భేటీ కానున్నారు. అయితే ఏపీకి సంబంధించిన కొన్ని అంశాలపై అటు ఆయా శాఖల కేంద్ర మంత్రులతో పాటు ప్రధాని మోదీతో భేటీ కానున్నారు. కాగా ఇప్పటికే పలుసార్లు ప్రధానితో భేటీ అయిన సీఎం జగన్ ఈసారి భేటీపై ప్రాధాన్యత చోటు చేసుకుంది.

**వథకాలకు నిధులే ప్రధాన అజెండా..**

రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ పాలనా పరంగా పెండింగ్‌లో ఉన్న పలు అంశాలను సీఎం జగన్ ప్రధాని వద్ద చర్చించి ఆమోదం తీసుకోవాలని భావిస్తున్నారు. అందులో భాగంగా ఇప్పటికే పలు సార్లు నివేదించిన పోలవరం సవరించిన అంచనాలు ప్రధాన అజెండాగా ఉంది. ముందస్తు నిధుల కేటాయింపులో భాగంగా ఇచ్చిన ప్రతిపాదనలకు ఆమోదం తెలిపే విధంగా ప్రధానితో సీఎం చర్చించనున్నారు. దీంతో పాటుగా ఏపీలో మచిలీపట్నం పోర్టు శంకుస్థాపన ప్రధానితో చేయించాలని సీఎం భావిస్తున్నట్లుగా తెలుస్తోంది. దీంతో పాటుగా ఏపీకి రావాల్సిన పెండింగ్ నిధులు.. అమలు చేయాల్సిన హామీలపైనా చర్చించనున్నారు.

# శ్రీశైలం మల్లన్న ఆలయంలో రాష్ట్రపతి ముర్ము ప్రత్యేక పూజలు



శ్రీశైలం : భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శ్రీశైలం మల్లన్న స్వామివారిని దర్శించుకున్నారు. ఢిల్లీ నుంచి సోమవారం ఉదయం హైదరాబాద్ చేరుకున్న రాష్ట్రపతి అక్కడి నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో శ్రీశైలం వెళ్లారు. ప్రధాన ఆలయం వద్దకు చేరుకున్న రాష్ట్రపతికి ఆలయ అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయంలోకి ప్రవేశించిన ముర్ము.. ముందుగా రత్న గర్భ గణపతిని దర్శించుకున్నారు. అనంతరం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామివారిని దర్శించుకుని రుద్రాభిషేకం, ప్రత్యేక పూజలు చేశారు. మల్లికా గుండంలో ప్రతిబింబించే ఆలయ విమాన గోపురాన్ని దర్శించుకున్నారు. భ్రమరాంబ దేవికి కుంకుమార్చన చేశారు. అనంతరం ఆలయ అర్చకులు రాష్ట్రపతికి వేదాశీర్వచనం పలికి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌కు అస్వస్థత




న్యూఢిల్లీ: కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.. ఇవాళ ఢిల్లీలోని ఎయిమ్స్ హాస్పిటల్‌లో అడ్మిట్ అయ్యారు. మంత్రి సీతారామన్ అస్వస్థతకు గురైనట్లు ప్రభుత్వ వర్గాల ద్వారా తెలుస్తోంది. 63 ఏళ్ల సీతారామన్‌ను హాస్పిటల్‌లోని ప్రైవేటు వార్డులో అడ్మిట్ చేశారు. ఇవాళ మధ్యాహ్నం 12 గంటలకు ఆమెను హాస్పిటల్‌కు తీసుకువెళ్లారు. మంత్రి నిర్మలకు సంబంధించిన చికిత్సపై మరింత సమాచారం రావాల్సి ఉంది. మంత్రి సీతారామన్‌కు ఉదర సంబంధిత ఇన్‌ఫెక్షన్ సోకినట్లు డాక్టర్లు తెలిపారు. రెగ్యులర్ చెకప్ కోసం హాస్పిటల్ వెళ్లినట్లు తొలుత వార్తలు వచ్చాయి. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం మెరుగ్గానే ఉందని, బెస్ట్ మెడికల్ కేర్ ఇస్తున్నట్లు తెలిపారు.



# సీబీఐ అధికారులు మా ఇంట్లోనే ఆఫీస్ తెరుచుకోవచ్చు: తేజస్వియాదవ్

పట్నా: యునైటెడ్ ప్రోగ్రెసివ్ అలయన్స్-1 (యూపీఏ-1) హయాంలో రైల్వే శాఖలో జరిగిన అవినీతికి సంబంధించి సీబీఐ అధికారులు మరోసారి ఆర్జేడీ అధినేత, బీహార్ మాజీ ముఖ్యమంత్రి లాలూ ప్రసాద్ యాదవ్‌ను విచారించనున్నారు. ఈ కేసులో ఇప్పటికే లాలూను విచారించి దర్యాప్తు ముగించిన అధికారులు మరోసారి కేసును రీఓపెన్ చేస్తున్నారు. ఈ మేరకు లాలూ ప్రసాద్ యాదవ్‌కు నోటీసులు ఇచ్చారు. దీనిపై లాలూప్రసాద్ యాదవ్ తనయుడు తేజస్వియాదవ్ తనదైన శైలిలో స్పందించారు. సీబీఐ అధికారులు ఒకసారి ఈ కేసులో దర్యాప్తు చేపట్టి ఎలాంటి అవినీతిని నిరూపించలేకపోయారని, ఇప్పుడు మరోసారి కేసును తిరగదోడుతున్నారని ఆరోపించారు. తన తండ్రి జీవితం తెరిచిన పుస్తకం లాంటిదని వ్యాఖ్యానించారు. సీబీఐ అధికారులు కావాలనుకుంటే మా ఇంట్లోనే ఆఫీస్ తెరుచుకుని, మమ్ములను రోజూ విచారించవచ్చని వ్యంగ్య వ్యాఖ్యలు చేశారు.

# ఆ ప్రాంతాలను యూనియన్ టెరిటరీగా మార్చండి.. సరిహద్దు వివాదం పరిష్కారానికి ఉద్ధవ్ సూచన



మహారాష్ట్ర: కర్ణాటక-మహారాష్ట్రల మధ్య నలుగుతున్న సరిహద్దు సమస్యను పరిష్కరించేందుకు మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ఉద్ధవ్ ఠాక్రే కొత్త ప్రతిపాదనతో ముందుకొచ్చారు. ఇదే సమయంలో రెండు రాష్ట్రాల్లో ప్రశాంతత కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఆయన ప్రశ్నించారు. రాష్ట్రాలకు గార్డియన్‌గా ఉండాల్సిన కేంద్రం.. సరిహద్దు వివాదాన్ని పరిష్కరించడంలో ప్రేక్షక పాత్ర వహించడమేంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'కర్ణాటక ఆక్రమిత మహారాష్ట్ర' ప్రాంతాలను కేంద్ర ప్రభుత్వం కేంద్ర పాలిత ప్రాంతంగా ప్రకటించాలని మహారాష్ట్ర ఎగువ సభలో శివసేన (యూబీటీ) నాయకుడు ఉద్ధవ్ ఠాక్రే సోమవారం రాష్ట్ర శాసన మండలిలో సూచించారు. ఈ సరిహద్దు గ్రామాల్లో తరతరాలుగా మరాఠీ మాట్లాడే ప్రజలు నివాసం ఉంటున్నారని, వారి దైనందిన జీవితం, భాష, జీవనశైలి అంతా మరాఠీ అన్నారు. ఈ సమస్య సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్నంత వరకు 'కర్ణాటక ఆక్రమిత మహారాష్ట్ర'ను కేంద్ర ప్రభుత్వం కేంద్ర పాలిత ప్రాంతంగా ప్రకటించాలి' అని ఆయన పేర్కొన్నారు. ఈ వివాదంపై మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే ఒక్క మాట కూడా మాట్లాడటం లేదని ఉద్ధవ్ ఎత్తిపొడిచారు. ఈ వివాదంపై రాష్ట్ర ప్రభుత్వ విధానం ఏంటని ఆయన ప్రశ్నించారు. ఈ విషయం కోర్టు పరిధిలో ఉన్నదని, స్టాటస్ కో ఆర్డర్లు ఉన్నాయని, అయితే వాతావరణాన్ని చెడగొట్టింది ఎవరు? అని కర్ణాటక ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకుని ఉద్ధవ్ ప్రశ్నించారు. ఇంత జరుగుతున్నా కేంద్రం ప్రేక్షక పాత్ర పోషిస్తున్నదని, గార్డియన్‌గా ఉండటం మరిచిపోయిందని ఎద్దేవా చేశారు.

# కర్ణాటకలో మాస్కులు తప్పనిసరి చేసిన ప్రభుత్వం



బెంగళూరు : కరోనా మహమ్మారి విజృంభిస్తున్న నేపథ్యంలో కర్ణాటక ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మాస్కులను తప్పనిసరి చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. థియేటర్లు, విద్యా సంస్థలు, బార్లు, రెస్టారెంట్లలో మాస్కులు ధరించిన వారికే అనుమతి ఇవ్వాలని ఆదేశించింది. కొత్త ఏడాది వేడుకల్లో మాస్కులు తప్పనిసరి చేసింది. జాగ్రత్త ఉండాలని, ఆందోళన అవసరం లేదని ప్రభుత్వం పేర్కొంది. కొవిడ్ అదుపులోనే ఉందని, ముందు జాగ్రత్త చర్యలు చేపట్టినట్లు ప్రభుత్వం తెలిపింది. అయితే న్యూ ఇయర్ వేడుకలు అర్ధరాత్రి ఒంటి గంట వరకు మాత్రమే నిర్వహించుకోవాలని ఆదేశించింది. ఆ తర్వాత వేడుకలను నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. న్యూఇయర్ వేడుకల వేళ.. ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి కే సుధాకర్ స్పష్టం చేశారు. గర్భిణులు, పిల్లలు, వృద్ధులు.. బహిరంగ ప్రదేశాల్లో తిరగకూడదని సూచించారు. పరిమితికి మించి జనాలను ఇండోర్ ఈవెంట్స్‌కు అనుమతించొద్దన్నారు.

మాస్టర్ కీ TV

అసెంబ్లీ నియోజకవర్గాల

తెలంగాణ కంటెంట్ ఓనర్స్

భారతదేశంలో ఫోర్త్ ఎస్టేట్ గా పిలవబడే మీడియా ,కొన్ని వర్గాలు, కొన్ని పార్టీల చేతిలో కీలుబొమ్మగా ఉన్న విషయం విధితమే. దీని వలన , మూడవ ఎస్టేట్స్ అయినటువంటి పార్లమెంట్, ఎగ్జిక్యూటివ్, జ్యూడిషరీ వ్యవస్థలోని తప్పిదాలు ప్రపంచానికి తెలియపరచలేకపోతుంది. మరీ ముఖ్యంగా ఈ దేశం బాగుండాలని కోరుకునే అభ్యుదయవాదులు బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, క్రిస్టియన్, ముస్లిం, మైనార్టీలు వారి సమస్యలు ప్రభుత్వాలకు తెలియకపోవడం వలన దేశాభివృద్ధిలో బహుజనులు పాలు పంచుకోలేక పోతున్నారు.

అదేవిధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు చెప్పిన విధంగా

"పక్షికి రెక్కలు లేకపోతే ఎగురలేదు, బహుజనులకు మీడియా లేకుంటే అభివృద్ధి లేదు

అని చెప్పిన దాన్ని స్ఫూర్తిగా తీసుకుని స్నేహ గ్రూప్ ఆచరిస్తుంది.

స్నేహ గ్రూప్ ఆధ్వర్యంలో మాస్టర్ కి టీవీ ఛానల్ (అంబేద్కర్ టీవీ ఛానల్) ను ,అంబేద్కర్ స్థాపించిన మూక్ నాయక్ పత్రిక 100 సంవత్సరములు ,స్నేహ క్లబ్ 20 సంవత్సరములు సందర్భంగా కేబుల్ ఛానల్ గా ప్రారంభించడం జరిగింది.

బహుజనులు వంద కోట్ల పెట్టుబడి పెట్టి ఛానల్ పెట్టలేరు. కాబట్టి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని 294 అసెంబ్లీ నియోజకవర్గాలలో 294 వ్యక్తులను గాని / సమూహాలను గాని చానల్ ఓనరుగా నియమిస్తూ వారి పెట్టుబడికి నష్టం లేకుండా ,ఆయా నియోజకవర్గాలలో నిజమైన ఓనరుగా హక్కులను ఇస్తున్నాము .

ఈ దిగువ తెలిపిన వ్యక్తులకు /సమూహాలకు నియోజకవర్గ ఓనర్లుగా గా నియమించి హక్కును ఇవ్వడం జరిగింది.

| S.No. | Name of the Content Owner | Contact No. | Name of the Constituency |
|---|---|---|---|
| 1 | N.KOTESHWARA RAO | 9440053858 | MALKAJGIRI ASSEMBLY CONSTITUENCY |
| 2 | G.KENNY BOB | 9490804553 | GOSHAMAHAL ASSEMBLY CONSTITUENCY |
| 3 | B PRABHAKAR | 9347970131 | CHEVELLA ASSEMBLY CONSTITUENCY |
| 4 | AREPALLY RAJENDER | 9440918371 | MANUKONDA ASSEMBLY CONSTITUENCY |
| 5 | N.SATYANARAYANA | 9440956600 | MEDCHAL ASSEMBLY CONSTITUENCY |
| 6 | M.PADMA SARMA | 9440000229 | UPPAL ASSEMBLY CONSTITUENCY |
| 7 | PROF.R.SHYAM SUNDER | 9949979835 | NALAGONDA ASSEMBLY CONSTITUENCY |
| 8 | G.RAMESH | 8332974330 | KOTHAGUDAM ASSEMBLY CONSTITUENCY |
| 9 | KUSUMA BHOGARAJU | 9347350692 | SERLINGAMPALLI ASSEMBLY CONSTITUENCY |
| 10 | G.KENNY BOB | 9490804553 | KARAWAAN ASSEMBLY CONSTITUENCY |

## ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి ఒక్క అధికారి కృషి చేయాలి: పల్నాడు జిల్లా కలెక్టర్ శివ శంకర్ లో తేటి



పల్నాడు జిల్లా నరసరావుపేట డిసెంబర్ 26 (ప్రజాపాలన ప్రతినిధి.) ప్రజా సమస్యల పరిష్కారం కోసం వచ్చే ప్రతీ ఒక్క అర్జీదారునుకి సకాలంలో మేలు చేసేందుకు ప్రతీ ఒక్క అధికారి కృషి చేయ్యాలని పల్నాడు జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి జిల్లా అధికారులను ఆదేశించారు. పల్నాడు కలెక్టర్ కార్యాలయం లోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ స్పందన (ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక) హాల్ లో సోమ వారం జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ప్రజలు పెద్ద ఎత్తున కలెక్టర్ కార్యాలయానికి తరలివచ్చి తమ సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. సుమారు 60 మందికి పైగా జిల్లా కలెక్టర్ ను కలిసి తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు.జిల్లా కలెక్టర్ తోపాటు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, జిల్లా రెవెన్యూ అధికారి వినాయకం లు ప్రజల నుంచి ఆర్జీలను స్వీకరించి సంభందిత జిల్లా అధికారులకు పంపి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల జిల్లా అధికారులు, రెవెన్యూడివిజన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.స్పందన ఫిర్యాదుల కార్యక్రమానికి తరలి వచ్చిన అర్జీదారులకు పల్నాడు జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ నిర్వాహకుల సహకారంతో అన్నదానం నిర్వహించారు. అన్నదాతలను జిల్లాధికారులు అభినందనలు తెలిపి సత్కరించారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వంగవీటి మోహన రంగా : కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ కార్యదర్శి జానీ



దాచేపల్లి ప్రజాపాలన న్యూస్: నారాయణపురం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దివంగత కాంగ్రెస్ పార్టీ మాజీ శాసనసభ్యులు వంగవీటి మోహన రంగా 34వ వర్ధంతి కార్యక్రమాన్ని పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ మైనార్టీ డిపార్ట్మెంట్ కార్యదర్శి కరాలపాటి జానీ మోహన రంగాకు ఘనంగా నివాళులర్పించారు . ఈయన పేదల పెన్నిధి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని,వారి బాగుకోసం చివరి వరకు పోరాడిన బెజవాడ పులిబిడ్డ పేద ప్రజల ముద్దు బిడ్డగా ప్రజల గుండెల్లో నిలిపోతారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు మాదాసు ఆదినారాయణ, రాజేష్, శీను పాల్గొని వంగవీటి మోహన రంగా కు ఘనంగా నివాళులర్పించడం జరిగింది

## పండుగ సీజన్‌లో తిరిగివచ్చిన సోచ్ రెడ్ డాట్ సేల్




గుంటూరు,ప్రజాపాలన ప్రతినిధి : అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తోన్న రెడ్ డాట్ సేల్‌తో ఈ పండుగ సీజన్‌ను మరింత అందంగా మార్చుకోండి. సోచ్ స్టోర్ల వద్ద, ఆన్‌లైన్‌లో ఈ అమ్మకాలు ప్రారంభమయ్యాయి. ఈ సేల్‌లో భాగంగా ఆకర్షణీయమైన రీతిలో 50 శాతం వరకూ రాయితీని విస్తృత శ్రేణిలో చీరలు, సల్వార్ సూట్లు, కుర్తీలు, టునిక్స్, డ్రెస్ మెటీరియల్స్‌పై పొందవచ్చు. సోచ్ రెడ్ డాట్ సేల్ లో విభిన్నమైన రంగులలో కాటన్, చందేరీ కుర్తీలు సైతం లభిస్తాయి. ఆకర్షణీయమైన డిజైన్లలో సల్వార్‌సూట్లు ఉండటంతో పాటుగా డిస్కౌంట్‌లో లభిస్తున్న చీరలు సైతం వైవిధ్యంగా ఉంటాయి.

## కొసనం నాగమాంబ సేవలు స్ఫూర్తిదాయక

### దేవాంగ కార్పొరేషన్ చైర్మన్ బీరక. సురేంద్ర, శ్రీ జ్యోతిర్మయి దేవాంగ సమితి ప్రతినిధి బీరక.పరమేష్ లు



చీరాల, డిసెంబర్ 26, ప్రజాపాలన : విద్యా రంగంలోనూ, సామాజిక సేవా రంగంలోనూ, అలుపెరుగని సేవలు అందిస్తూ, అందరికీ స్ఫూర్తి దాయకంగా నిలిచిన సరస్వతి దేవి సమానురాలు కొసనం నాగ మాంబ అని, దేవాంగ కార్పొరేషన్ చైర్మన్ బీరక. సురేంద్ర, శ్రీ జ్యోతిర్మయి దేవాంగ సమితి ప్రతినిధి బీరక పరమేష్ లు అన్నారు. శ్రీ జ్యోతిర్మయి దేవాంగ సమితి ఆధ్వర్యంలో, చీరాల మండలం దేవాంగపురి మహాలక్ష్మి అమ్మవారి చెట్టు సెంటర్లో జరిగిన కార్యక్రమములో, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత శ్రీ గుత్తి హేరంబరరావు చేతుల మీదుగా, బండ్లబపయ్య విద్యాసంస్థలు శతాబ్ది ఉత్సవాలు, ముఖచిత్రంగా, నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించారు. అనంతరం సుదీర్ఘ కాలంగా (52 సం) విద్యాసేవ మరియు సామాజికసేవ చేస్తున్న సరస్వతీదేవి సమానురాలు కొసనం నాగమాంబ ని ఘనంగా సన్మానించారు. కార్య క్ర మంలో దేవాంగ సంఘ ప్రముఖులు, శ్రీ జ్యోతిర్మయి దేవాంగ సమితి సభ్యులు, స్థానిక నాయకులు,గ్రామ పెద్దలు, ప్రజలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జనవరి 3న మెగా జాబ్ మేళా



భీమవరం, డిసెంబర్ 26 (ప్రజాపాలన ప్రతినిధి) :నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే ఆశయంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నియోజకవర్గాలవారీగా మెగా జాబ్ మేళాలు ఏర్పాటు చేస్తున్నారని దీనిలో భాగంగా వచ్చే నెల జనవరి 3 న భీమవరంలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామని శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ వెల్లడించారు. సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఎంప్లాయిమెంట్ డిపార్ట్మెంట్, సీడాప్ సౌజన్యంతో స్థానిక ఆర్.ఆర్.డి.ఎస్ ప్రభుత్వడిగ్రీ కళాశాలలో ఈజాబ్ మేళా జరుగుతుందని తెలిపారు. ఈ జాబ్ మేళా నందు సుమారు 14 కంపెనీల ప్రతినిధులు పాల్గొని 755 మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేవిధంగా చర్యలు తీసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. ఈ జాబ్ మేళాలో ముత్తుట్ ఫైనాన్స్, అపోలో ఫార్మసీ, ఆక్సిస్ బ్యాంకు, ట్రిజియో టెక్నాలజీస్, గ్రీన్ టెక్ ఇండస్ట్రీస్ వంటి 14 కంపెనీలలో టెక్నికల్ సపోర్ట్ ఇంజనీర్, జి.ఐ.ఎస్ ఇంజనీర్, సర్వీస్ ఇంజనీర్, కస్టమర్ రిలేషన్ కోఆర్డినేటర్, ఇన్సైడ్ కార్పొరేట్ సేల్స్, క్వాలిటీ కంట్రోల్, మిషన్ ఆపరేటర్, టెలికాలర్స్, లోన్ ఆఫీసర్ వంటి ఉద్యోగాలకు అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. భీమవరం, పట్టణంతోపాటు పశ్చిమగోదావరి జిల్లాలోని పలు ప్రాంతాలు, విజయవాడ, తిరుపతి, చెన్నై ప్రాంతాలలో ఉద్యోగ అవకాశాలు ఉన్నట్లు వివరించారు. పదవతరగతి, ఇంటర్, పాలిటెక్నిక్, డిగ్రీ, ఇంజినీరింగ్, పి.జి వంటి విద్యార్హతలు ఉండి 18-35 వయసు గల వారు అర్హులని ఈ జాబ్ మేళాకు హాజరు అయ్యే అభ్యర్థులు తమ బయోడేటా, సర్టిఫికెట్ల నకళ్ళతో హాజరు కావాలని ఆయన సూచించారు. ఇతర వివరాలకు శ్రీనివాస్ -8688594244, నాగేంద్ర - 8919684670, లేదా టోల్ ఫ్రీ నెంబర్ 9988853335 ను, ఏపి ఎస్.ఎస్.డి.సి వెబ్ సైట్ ను సంప్రదించాలని ఆయన కోరారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వంగవీటి మోహనరంగా 34వ వర్ధంతి






రాజుపాలెం ప్రజాపాలన ప్రతినిధి: సత్తెనపల్లి నియోజకవర్గం లోని వివిధ గ్రామాల్లో నిర్వహించిన వర్ధంతి వేడుకల్లో మొదటగా మాదల గ్రామం జనసైనికుల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు శ్రీ బొర్రా అప్పారావు గారు పాల్గొని రంగా గారి విగ్రహానికి నివాలులర్పించి వారి ఆశయాలను జనసేన తో సాధ్యమని తెలియచేశారు.. తదుపరి రుద్రవరం గ్రామం, బ్రుగభండ గ్రామాలలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు..తదుపరిగా సత్తెనపల్లి పట్టణం వడ్డవల్లి లో రంగా గారి అబిమానుల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని పూల మాలలతో నివాళులర్పించి రంగా గారు బలహీన వర్గాల కోసం ఆయన చేసిన త్యాగం చరిత్ర ఎన్నటికీ మరువదని ఆయన ఆశయాలకై జనసేన పోరాడుతుందని కొనియాడారు.అనంతరం రాజుపాలెం మండలంలో రంగా గారి అబిమానుల ఆహ్వానం మేరకు అబిమానుల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని రంగా గారి విగ్రహాలకు పూలమాలలు వేసి ఆయన త్యాగాలను, ధైర్య సాహసాలను ప్రత్యర్ధి పార్టీలపై ఆయన చేసిన పోరాటాలను కొనియాడుతూ రాజకీయాలలో ఆయన ప్రస్థానం తెలుగుజాతి ఉన్నంతకాలం చరిత్రలో నిలిచిపోతుందని తెలియజేశారు.ఆ తరువాతి గా నేకరికల్లు మండల కుంకులగుంట,చేజర్ల గ్రామాలలో నిర్వహించిన వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొని రంగా గారు ఒక్క కులానికి మాత్రమే నాయకుడు కాదు అన్ని వర్గాలవారికి ఆయన ఒక స్పూర్తిదాయకం మరియు అన్ని వర్గాలవారి గుండెల్లో ఆయన స్థానం చిరస్మరణీయం అని రంగా గారి పోరాటాలను గుర్తు చేశారు.. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మిశెట్టి సాంబశివరావు గారు, ఏడవ వార్డు కౌన్సిలర్ రంగిశెట్టి సుమన్ గారు,ముప్పాళ్ళ మండల అధ్యక్షులు సిరిగిరి పవన్, సత్తెనపల్లి రూరల్ మండలాధ్యక్షులు నాదెండ్ల నాగేశ్వరావు గారు, రాజుపాలెం మండలం అధ్యక్షులు తోట నరసయ్య గారు, నకరికల్లు మండల అధ్యక్షులు శ్రీ తాడువాయి లక్ష్మీ గారు, జిల్లా ప్రోగ్రాం కమిటీ సభ్యులు బత్తుల కేశవ, నాగభూషణం, దూళిపాళ్ల మాజీ సర్పంచ్ చిలక సత్యం గారు, మరియు షేక్ జాన్ పీరా, తూలవా సీతయ్య, కేదారి రమేష్ రామి శెట్టి సన్నీ, పసుపులేటి మురళి, ఛాతికిల ఏడుకొండలు,స్వరూపు, సైదా మస్తాన్, పెద్ద ఎత్తున జనసైనికులు కార్యకర్తలు పాల్గొని రంగా గారికి ఘనంగా నివాళులు తెలిపారు.

## అయ్యప్ప స్వామి ఆలయంలో క్యాలెండర్ ఆవిష్కరణ



తిరుపతి 26 డిసెంబర్ ప్రజా పాలన ప్రతినిధి :సదుం మండలం ఎర్రరాతి వారి పల్లెలో అయ్యప్ప స్వామి ఆలయంలో ఆంధ్ర రాష్ట్ర విద్యుత్ , అటవీ శాఖ సైన్స్ అండ్ టెక్నాలజీ భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి , తంబళ్లపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారక నాద రెడ్డి , వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి శ్రీ బోయకొండ గంగమ్మ తల్లి చైర్మన్. మిడ్డీ 0ట్టి శంకరనారాయణ మరియు ఆలయ ఈవో చంద్రమౌళి ఆధ్వర్యంలో ఆలయమునకు నూతన సంవత్సరం పురస్కరించుకొని చిత్తూరు జిల్లా ప్రింటింగ్ ప్రెస్ అధ్యక్షుడు మురళీమోహన్ రెడ్డి ముద్రించి ఇచ్చిన క్యాలెండర్ ఆవిష్కరించారు. ప్రతి సంవత్సరం మాఘ మాసంలో ఆలయంలో ఆనవాయితీగా జరిగే లక్ష కుంకుమార్చన గోడ పత్రికలను భక్తులకు సమర్పించే రసీదు పుస్తకాలను కూడా ఈ కార్యక్రమంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ పాలకవర్గ సభ్యులు పూర్ణిమ రాయల్ మోహన్ జె వెంకటరమణారెడ్డి ఏజెన్సీ సురేందర్ రెడ్డి ఆలయ అర్చకులు వశిష్ట ఆచార్యులు ఆలయ సిబ్బంది పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబ సభ్యుల అభిమానులు తదితరులు పాల్గొన్నారు.


## విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఉద్యోగుల సంక్షేమమే లక్ష్యం

### ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గౌర్రె పాటి ప్రభాకర్ విశ్వకర్మ



చీరాల, డిసెంబర్ 26, ప్రజాపాలన : విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఉద్యోగుల సంక్షేమమే లక్ష్యంగా, విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఉద్యోగుల సంక్షేమ సంఘం అహర్నిశలు పనిచేస్తుందని,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గౌర్రెపాటి ప్రభాకర్ విశ్వకర్మ అన్నారు. చీరాల నియోజకవర్గ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో, నూతన సంవత్సరం 2023 క్యాలెండర్ ను, చీరాల పేరాల పట్టణ విశ్వబ్రాహ్మణ కమ్యూనిటీ హాలు నందు ఆవిష్కరించారు. ఈ సభకు చీరాల నియోజకవర్గ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఉద్యో గుల సంఘ అధ్యక్షుడు బ్రహ్మశ్రీ వంగి పురపు శివ నాగేశ్వర రావు అధ్యక్షత వహించారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గౌర్రె పాటి ప్రభాకర్ విశ్వకర్మ పాల్గొన్నారు.ఈ సందర్భం గా సంఘం రాష్ట్ర అధ్యక్షులు గౌర్రెపాటి ప్రభాకర్ విశ్వకర్మ మాట్లాడుతూ, త్వరలో జిల్లా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులను, నియమించడం జరుగు తుందని, సంఘ నిర్మాణం కోసం, ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందించాలని కోరారు. ప్రస్తుతం ఉపాధ్యాయ బదిలీలు జరుగుతున్న సందర్భంగా ఆలస్యం అయ్యిందని, బదిలీలు పూర్తయిన వెంటనే, ఖచ్చితంగా పూర్తి స్థాయి కార్యవర్గాలు ఏర్పాటు చేసేందుకు, యుద్ధప్రాతి పదికన చర్యలు చేపడతామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో చీరాల నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు శివాంజనేయ ప్రసాద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంగలకుదిటి నాగ వీర భద్రాచారి, కోశాధికారి మంగళగిరి పిచ్చియాచారి, సంఘ కోశాధికారి ఆదిమూలం ప్రభాకర్ రావు, అనంత శ్రీరామచంద్రమూర్తి, గుంటముక్కల వీర బ్రహ్మం, మణికేశ్వరం మధు, ఇంకొల్లు హేమ సుందర్, బాల భాస్కర్, కీనెల శంకర్, కొండముది సురేంద్ర, వంగిపురపు హరిహర ప్రసాద్, ముదపాక విశ్వనాథ చార్యులు, మంగళగిరి సుజాత, అనుపోజ్ వరప్రసాద్,తదితరులు పాల్గొని సభను ఉద్దేశించి మాట్లాడుతూ, చీరాల నియోజకవర్గ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఉద్యోగుల సంక్షేమ సంఘం సహాయసహకారాలు, అందించేం దుకు ముందుంటుందని తెలియజేశారు. భవిష్యత్ లో సంఘం అభివృద్ధి కి సహకరిస్తామని తెలియజేసారు.

## రంగా ఆశయ సాధనకు అంకితభావంతో కృషి చేస్తా: కాపునాడు ఉమ్మడి ప్రకాశం జిల్లా కన్వీనర్ ఆమంచి స్వాములు



వేటపాలెం, డిసెంబర్ 26, ప్రజాపాలన : పేద, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి గా, జీవించినంత కాలం పేదల అభ్యున్నతికై అహర్నిశలు శ్రమించి, కాపు సామాజిక వర్గ సంక్షేమానికి, విశేష కృషి చేసిన స్వర్గీయ వంగవీటి మోహన రంగా, ఆశయాల సాధనకు అంకితభావం తో కృషి చేస్తానని, కాపునాడు ఉమ్మడి ప్రకాశం జిల్లా కన్వీనర్, కాపు సంఘ ప్రముఖ నేత ఆమంచి శ్రీనివాసరావు(ఆమంచి స్వాములు)స్పష్టం చేశారు.కాపు సంఘ ప్రముఖ నేత స్వర్గీయ వంగవీటి మోహన రంగా వర్ధంతి సందర్భంగా,వేటపాలెం మండలం, దేశాయిపేట పంచాయితీ, ఆమోదగిరి పట్నం, సాయిబాబా గుడి సమీపంలోని, వంగవీటి మోహన రంగా విగ్రహానికి, ప్రకాశం జిల్లా కాపు సంఘం అధ్యక్షులు, కాపు నాడు కన్వీనర్ ఆమంచి శ్రీనివాసరావు (ఆమంచి.స్వాములు) పాలాభిషేకం చేసి, పూలమాలలు వేసి, ఘన నివాళులు అర్పించారు. ఈ సంద ర్భంగా కాపునాడు కన్వీనర్ స్వాములు మాట్లాడుతూ, పేదల సంక్షేమానికి, కాపుల అభ్యున్నతికి, రంగా చేసిన సేవలు స్ఫూర్తిదాయక మని, ఆయన ఆశయాల సాధనకు,ఆలోచనలకనుగుణంగా, అడుగులు వేస్తామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కాపులందరిని సమైక్యపరిచి, ఐక్యతను చాటి చెబుతామని ప్రకటించారు. రంగా చేసిన సేవలను గుర్తు చేశారు. కార్యక్రమంలో కాపు సంఘ ప్రముఖులు మిరియాల శ్రీనివాసరావు, గుడి సుబ్బారావు, గొలకారం సిద్ధులు, గోలకారం వీర మోహన్, గండి శంకర్ మరియు గ్రామ పెద్దలు, చీరాల నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న కాపు యువత, కాపు సంఘ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రంగా




ఉండి, డిసెంబర్ 26 (ప్రజాపాలన ప్రతినిధి) :వంగవీటి మోహనరంగా 34వ వర్ధంతి సందర్భంగా సోమవారం ఉండి మండలం చెరుకువాడ గ్రామంలో ఉండి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ జుత్తుగ నాగరాజు ఆధ్వర్యంలో జనసేన పార్టీ నియోజికవర్గ నాయకులు, వీర మహిళలు, జనసైనికులు వంగవీటి మోహనరంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జుత్తిగ నాగరాజు మాట్లాడుతూ వంగవీటి మోహనరంగా ఒక కులానికి ప్రాంతానికి పరిమితమైన వ్యక్తి కాదని బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కృషి చేశారని పేద ప్రజల అభ్యున్నతి కోసం పోరాడుతూ ప్రాణాలు అర్పించిన మహనీయుడని రంగా సేవలను కొనియాడారు. వంగవీటి మోహనరంగా ఎంతో మందికి స్ఫూర్తిదాయకమని నాగరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉండి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు వీర మహిళలు పాల్గొన్నారు.

## గోకవరం నూతన తాసిల్దార్ గా శ్రీనివాస్



గోకవరం ప్రజా పాలన డిసెంబర్ 26: తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండల తాసిల్దార్ గా శ్రీనివాస్ నియమితులయ్యారు గోకవరం లో తాసిల్దార్ పోస్టు కొంతకాలంగా ఖాళీగా ఉండడంతో గోకవరం రెవెన్యూ కార్యంలో డిప్యూటీ తాసిల్దార్ గా పనిచేస్తున్న దివ్యభారతి ఇన్చార్జి తహసీల్దారిగా విధులు నిర్వహించారు అయితే గోకవరం లో ఖాళీగా ఉన్న తాసిల్దార్ పోస్టులో జిల్లా కార్యాలయంలో పనిచేస్తున్న శ్రీనివాస్ ను గోకవరం మండల తాసిల్దార్ గా నియమిస్తూ జిల్లా కలెక్టర్ మాధవి లత ఉత్తర్వులు జారీ చేశారు. ఈయన సోమవారం మండలం తాసిల్దారిగా పదవి బాధ్యతలు స్వీకరించారు

## రైతు భరోసా కేంద్రానికి తాళాలు వేసిన రైతులు



గోకవరం ప్రజా పాలన డిసెంబర్ 26: తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం తంటికొండ గ్రామంలో రైతు భరోసా కేంద్రానికి రైతులు తాళాలు వేసి తమ నిరసన తెలియజేశారు తంటికొండ రైతులు పండించిన వరి పంటను రైతు భరోసా కేంద్రానికి చేరావేయటానికి సుమారు 50 వేల గోన సంచులు అవసరం అవుతాయి అయితే ప్రభుత్వం వీరు సరిపోయేందుకు గోను చంచులు సరఫరా చేయలేదు వారి పంట కొనుగోలుకు ప్రభుత్వం ఈ నెల వరకు డెడ్ లైన్ విధించింది రైతాంగానికి సరిపోయే విధంగా గోను సంచులు సరఫరా చేయకపోవడంతో రైతులు పరిస్థితి అఘోరాశముగా తయారైంది కావున ప్రభుత్వం రైతులకు సరిపడే విధంగా గోను చంచులు సరఫరా చేయాలని కోరుతూ రైతులందరూ రైతు భరోసా కేంద్రానికి తాళాలు వేసి తమ నిరసన తెలియజేశారు

## వేగేసేన నరేంద్ర వర్మ ఆశయాలను అనుసరిస్తున్న తెలుగుదేశం పార్టీ నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు ఉమ్మారెడ్డి వెంకటేష్



బాపట్ల జిల్లా ప్రజాపాలన డిసెంబర్ 26.క్రిస్మస్ పండుగ సందర్భంగా నరేంద్ర వర్మ ఆశయాల సాధన కోసం పనిచేస్తున్న ఉమ్మారెడ్డి వెంకటేష్. ఈరోజు కొండు బోట్ల వారి పాలెం లో క్రిస్మస్ పండుగ సందర్భంగా , ఆడవారికి, ఇంటింటికి ఒక్కొక్క చీర 50 చీరలు పంచడం జరిగింది. అదేవిధంగా ఎస్టీ కాలనీలో నాగరాజు కాలువ కట్టపైన నివసిస్తున్న ప్రజలను చూసి చలికి వణుకుతున్న 60. కుటుంబస్తులకు ఇంటికి ఒక రగ్గు లెక్కన 60 కుటుంబాలకు 60 రగ్గులు తనకంటూ ఒక స్థానం సంపాదించుకుంటున్న కొండుబొట్లవారిపాలెంలో వేగేసేన నరేంద్ర వర్మ ఆశయాలను పాటిస్తూ కొండుబొట్ల వారిపాలెంలో గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది వచ్చిన నేనున్నానని ముందుకు వెళ్లి వారికి కావలసిన ఆర్థిక సహాయం వారికి కావలసిన మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసి వారికి అండగా నిలబడి ఉంటున్న ఉమ్మారెడ్డి వెంకటేష్ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు.

## క్రిస్మస్ సందర్భంగా 33వ చర్చిలోచంగల్ రాయ్ తోటలో ముఖ్య అతిథిగా వేగేసేన నరేంద్ర వర్మ



బాపట్ల జిల్లా ప్రజాపాలన డిసెంబర్ 25. క్రిస్మస్ పర్వదినం సందర్భంగా బాపట్ల పట్టణం చెంగల్రాయుడి తోట నందు గల చర్చ్ వద్ద జరిగిన వేడుకలలో ముఖ్య అతిథిగా పాల్గొని మత పెద్దలు, తెలుగుదేశం పార్టీ క్రైస్తవ నాయకులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి క్రైస్తవ సోదర సోదరీమణులు అందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసిన బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ లివేగేశన నరేంద్ర వర్మలి . ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు దయబాబు, షాలేం రాజు సలగల సురేష్, ఆడే వంశీ జాన్సీ మరియు క్రైస్తవ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## కూనపరెడ్డి అవినాష్ నాయుడు జన్మదిన వేడుకలు



బాపట్ల జిల్లా ప్రజాపాలన డిసెంబర్ 26: కూనపరెడ్డి అవినాష్ నాయుడు పుట్టినరోజు సందర్భంగా అదే రోజు క్రిస్మస్ పండుగ సందర్భంగా పలుచోట్ల అభిమానులు, ఫ్రెండ్స్ , యూత్ , వైసీపీ నాయకులు. అందరూ కలిసి ఎంతో ప్రేమ అనురాగాలతో కలిసిబాపట్ల లో పలుచోట్ల కేక్ కటింగ్ చేపించారు సాయంత్రం అందరికీ ప్రేమ విందు ఏర్పాటు చేయడం జరిగింది అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో సంబంధిత అధికారులు నాయకులు అడిషనల్ ఎస్పీ ఏ.సి.పి బాపట్లలో రిసార్ట్స్ లో కేక్ కటింగ్ ఘనంగా చేర్పించడం జరిగింది అందరూ కలిసి ఎంతో ఆహ్లాదకరంగా సంతోషంగా ప్రేమ విందులో పాల్గొనడం జరిగింది బాపట్ల వైసీపీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, జనసేన పార్టీ నాయకులు చీరాల వైసీపీ నాయకులు. గుంటూరు కి సంబంధించిన కొంతమంది డాక్టర్లు, ఫ్రెండ్స్ తదితరులు పార్టీలకు అతీతంగా అందరూ కలిసిఈ పుట్టినరోజు వేడుకలు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## అందరివాడు వంగవీటి రంగ: అంబటి రాంబాబు



సత్తెనపల్లి: ప్రజాపాలన: కులం... మతం... వర్గం...ప్రాంతంతో సంబంధం లేకుండా రాష్ట్రంలో అందరివాడిగా కీర్తి పొందిన మహోన్నత వ్యక్తి వంగవీటి మోహన రంగా అని రాష్ట్ర జల వనరుల శాఖామాత్యులు అంబటి రాంబాబు అన్నారు . సోమవారం వంగవీటి రంగా 34వ వర్ధంతిని పురస్కరించుకొని జరిగిన కార్యక్రమాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ముందుగా నియోజకవర్గ కార్యాలయంలో రంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం తాలూకా తెలగ సంఘం హాస్టల్, పోలేరమ్మ చెట్టు వద్ద ఉన్న విగ్రహాలకు ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంబటి మాట్లాడుతూ కాపు సామాజిక వర్గంలో అత్యంత ప్రజాదరణ కలిగిన నాయకుడు రంగా అన్నారు. అన్ని వర్గాల్లో కలుపుకొని పోవడంలో ఆయన ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ నాయకులు చల్లంచల్ల సాంబశివరావు, వైస్ చైర్మన్ షేక్ నాగూర్ మీరాన్, కోటేశ్వరరావు నాయక్, యువజన నాయకులు, కౌన్సిలర్ అచ్యుత శివప్రసాద్, ప్రముఖ న్యాయవాది బగ్గి నరసింహారావు, తాలూకా తెలక సంఘం అధ్యక్షులు ఆకుల శివయ్య, రాజుపాలెం మండల కన్వీనర్ ఏపూరి శ్రీనివాసరావు, సర్పంచ్ పులిబండ్ల అశోక్ ,చిట్టా విజయ భాస్కరరెడ్డి , వెలుగూరి శరత్, కౌన్సిలర్ ఆకుల రమేష్, ఆకుల హనుమంతరావు, పెద్దింటి వెంకటేశ్వర్లు, సిరిగిరి వెంకట్రావు, వల్లం నరసింహారావు, దాసరి తిరుపతిరావు తుమ్మల వెంకటేశ్వరరావు, తోట లక్ష్మీనారాయణ,పెండెం బాబురావు, సహారా మౌలాలి కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు..

# పాస్టర్ సుదర్శనం సామ్యూల్ ఆధ్వర్యంలో ఘనంగా క్రిష్మస్ వేడుక





జగ్గంపేట ప్రజా పాలన ప్రతినిధి.గండేపల్లి మండలం గండేపల్లి లో అరుంధతి వీధిలో పాస్టర్ సుదర్శన్ సామ్యూల్ ఆధ్వర్యంలో కృష్మస్ వేడుక ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల చంటిబాబు గండేపల్లి ఎమ్.పి.పి. చల్లగాళ్ల దొరబాబు వైయాస్ అర్ సీపీ పార్టీ సినియర్ నాయకులు మద్దిపట్ల రామకృష్ణ చౌదరి ముఖ్య అతిథులుగా క్రిష్మస్ వేడుకలో పాల్గున్నారు జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల చంటిబాబు మాట్లాడుతూ ఈ క్రిష్మస్ కార్యక్రమానికి విచ్చేసినటువంటి పిల్లలకు పెద్దలకు ప్రతి ఒక్కరికి ముందుగా క్రిష్మస్ శుభాకాంక్షలు తెలిపారు రాజులకు రారాజు దయమయుడు అయినటువంటి యేసు ప్రభు ఈ రోజు జన్మించిన రోజు ఈ రోజు ప్రపంచవ్యాప్తంగా ఎక్కువ దేశాలలో జరుపుకోవడం జరుగుతుంది. డిసెంబర్ 1వ తారీకు నుంచి డిసెంబర్ 31వరకు కాకుండా జనవరి లో కూడా జరుపుకునే వేడుక ఈ క్రిష్మస్ అందరు కూడా ప్రతి ఒక్కరు జరుపుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు గండేపల్లి.ఎమ్ పి.పి. చల్లగాళ్ల దొరబాబు మాట్లాడుతూ క్రిష్మస్ వేడుకకు విచ్చేసినటువంటి గ్రామ పెద్దలకు మరియు పిల్లలకు ముందుగా క్రిష్మస్ శుభాకాంక్షలు తెలిపారు ఈ రోజు న యేసుబాబు పుట్టినరోజు సందర్బంగా ఈ రోజు క్రిస్మస్ వేడుకల ప్రపంచ వ్యాప్తంగా ఎక్కువ దేశాలలో జరుపుకుంటారు అటువంటి క్రిష్మస్ వేడుక ఇక్కడ జరుపుకోవడం ఇటువంటి కార్యక్రమనికి పిలుపునిచ్చినటువంటి పాస్టర్ సుదర్శన్ సామ్యూల్ కి ధన్యవాదములు తెలిపారు తందంతరం వైయస్ అర్ సీపీ పార్టీ నాయకులు మద్దిపట్ల రామకృష్ణ చౌదరి మాట్లాడుతూ ముందుగా అందరికి పిల్లలకు పెద్దలకు క్రిష్మస్ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో భాగంగా జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల చంటిబాబు.పాస్టర్ సుదర్శన్ సామ్యూల్ కలిసి కేక్ కటింగ్ చేసి అందరికి క్రిష్మస్ శుభాకాంక్షలు తెలిపారు పాస్టర్ సుదర్శన్ సామ్యూలుముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల చంటిబాబు కు షాల్వా కప్పి పూల దండ వేసి సన్మానం చేశారు తదంతరం భోజనాలు చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పిల్లలు పెద్ద ఎత్తున పాల్గున్నారు.

# ముక్తేశ్వరంలో మనుస్మృతి దహనం



అయినవిల్లి డిసెంబర్ 25 ప్రజాపాలన ప్రతినిధి.:మనుస్మృతిలోని విద్వేషభావనలే ఆధునిక ప్రజాస్వామ్యం లోనూ కొసాగటం గర్హనీయమని మానవహక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యేడిద రాజేష్ అన్నారు.మనుస్మృతి దహన దివస్ ను ముక్తేశ్వరం కూడలిలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద ఆదివారం నిర్వహించారు. ముందుగా అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అంతరం రాజ్యాంగ వ్యతిరేక శక్తులు నశించాలని,అంబేడ్కర ఆశయాలు వర్థిల్లాలని నినాదాలు చేసారు. అనంతరం మనుధర్మశాస్త్ర పేజీలను అందరూ దహనం చేసారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మాలమహానాడు అద్యక్షుడు గిడ్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన తర్వాత కూడా సామాజిక అసమానతలు పెచ్చురిల్లటానికి మనధర్మశాస్త్ర ప్రభావమే కారణమని అన్నారు. దేశంలో అసమాలను ప్రతిపాదించి స్థిరీకరించిన మనుధర్మ శాస్త్ర అమానవీయతను ధ్వంసం చేసే ప్రతీకాత్మక వ్యక్తీకరణే మనుస్మృతి దహనమని న్యాయవాది బడుగు భాస్కర జోగేష్ వివరించారు. అంబేడ్కర్ భావజాలపు వెలుగులో సామాజిక సమస్యల పరిష్కార కృషిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని హెచ్.ఆర్.ఎఫ్. రాష్ట్రకార్యదర్శి ఎ.రవి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వైస్.ఎంపిపి.బయ్యా చినబాబు,సర్పంచ్ లు కాకర బాబ్జి,వార జయ సావిత్రి, కుమ్మరి మాధవీలత,కుసుమ సునీల్,కుంచే చంద్ర కాంతుడు,పెట్టా పండు,బొంతు రాజేంద్ర,కుమ్మరి రమణ,న్యాయవాది వార లక్ష్మి నరశింహరామ్,కుసుమ బహుగుణ,సరెళ్ళ సత్యనారాయణ, మాజీ ఎఎంసి ఉపాధ్యక్షుడు గెల్లా అశోక్, కాకర శ్రీనివాస్, జె.రాజ్ కుమార్, నరశింహమూర్తి,పెనుమాల గణేష్,నేరేడుమిల్లి వినయ్ కుమార్,బి.అగ్ని,బి.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## 8వ తరగతి విద్యార్థులకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 'పంపిణీ'



ఈ కార్యక్రమానికి గౌరవనీయులు పెద్దలు శ్రీ పెద్దిరెడ్డి అన్నగారు, శ్రీ జింక చలపతి గారు, మండల అధ్యక్షులు శ్రీ రామ్మూర్తి గారు, %ఓజ్ాఎ% శ్రీ దామోదర్ రాజు గారు, సింగిల్ విండో చైర్మన్ రవిచంద్ర రెడ్డి గారు, ప్రధానోపాధ్యాయులు, చౌడేపల్లి సర్పంచ్ వరుణ్ గారు ఎక్స్ ఎంపీపీ అదేవిధంగా ఎక్స్ ఎంపీపీ రెడ్డి ప్రకాష్ మరియు విద్యాశాఖ అధికారి పాల్గొన్నారు.

## యువతుల భవితకు మార్గం, నిరుపేద విద్యార్థిని చదువుకు ఎమ్మెల్యే లక్ష రూ.ల సాయం



మహిళలందరూ చదువుకోవాలని అప్పుడే వారి కుటుంబము సమాజం కూడా ప్రగతి పథంలో నడుస్తుందని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి గారు అన్నారు.అందులో భాగంగా శ్రీకాళహస్తి పట్టణం,19వ వార్డులో %వీవీ% వాడ(అరుంధతివాడాలో) నివసిస్తున్న జాహ్నవి రేణిగుంటలోని జపన్య నర్సింగ్ కాలేజ్ లో చదువుతున్నారు, కళాశాల ఫీజు కట్టడానికి వారి ఆర్థిక స్తోమత సరిపోకపోవడంతో ఈరోజు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే గారిని ఆశ్రయించారు.ఆమె సమస్య విన్న ఎమ్మెల్యే గారు తన కాలేజీ ఫీజు ?1లక్ష రూపాయలను వెంటనే అందజేసి ఇంకేమన్నా సహాయం కావాలన్నా నేరుగా తనకు తెలియజేయవలసిందిగా తెలిపారు. అలాగే తను బాగా చదువుకొని తన కుటుంబ సభ్యులను బాగా చూసుకోవాలని తెలిపారు.

## 8వ తరగతి విద్యార్థులకు ల్యాప్టాప్ పంపిణీ చేసిన సర్పంచ్ కాశీ



అయినవిల్లి డిసెంబర్ 26 ప్రజాపాలన ప్రతినిధి.:మాగం సర్పంచ్ కాశీ వీర వెంకట సత్య నారాయణ ఆధ్వర్యంలో ఆ గ్రామ ప్రజా పరిషత్ స్కూలు నందు ఎనిమిదవ తరగతి చదువుచున్న పిల్లలకు ల్యాప్టాప్ లను పంపిణీ చేశారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా పి. గన్నవరం నియోజకవర్గం అయినవిల్లి మండలం మాగాం గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు సోమవారం స్థానిక గ్రామ సర్పంచ్ కాశీ వీర వెంకట సత్యనారాయణ ఆధ్వర్యంలో, ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా ల్యాప్టాప్ పంపిణీ చేస్తున్నారు. కార్యక్రమంలో భాగంగా కాశీ చేతుల మీదుగా పిల్లలకు లాప్టాప్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ బొక్క రాజు, గ్రామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శాఖ అధ్యక్షుడు వేటుకూరి సుబ్బారాజు , సొసైటీ ప్రెసిడెంట్ కాశిరాజు మరియు స్కూల్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అనుపాలెం గ్రామంలో రంగా 34వ వర్ధంతి వేడుకలు: ఏపూరి



రాజుపాలెం ప్రజాపాలన: వంగవీటి మోహనరంగా 34వ వర్ధంతి పురస్కరించుకున్న సందర్భంగా మండలంలోని అనుపాలెం గ్రామంలో గాంధీ పార్క్ సెంటర్ దగ్గర ఉన్న వంగవీటి మోహనరంగా విగ్రహానికి సోమవారం వైఎస్ఆర్సిపి రాజుపాలెం మండల అధ్యక్షులు ఏపూరి శ్రీనివాసరావు పూలమాలలు ఏసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఏపూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ వంగవీటి మోహనరంగా ఒక కాపు కులానికి మాత్రమే నాయకుడు కాదు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అన్నారు. ప్రజల కోసం పుట్టిన నాయకుడు, ప్రజల సంక్షేమమే ఆయన ఊపిరిగా పని చేశారు. ఒక మాట చెప్పాలి అంటే వంగవీటి మోహన రంగా ప్రజల పక్షపాతి అని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో అనుపాలెం గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, రాజుపాలెం సర్పంచ్ పులి బండ్ల అశోక్ సొసైటీ మాజీ అధ్యక్షులు తోట లక్ష్మీనారాయణ, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు రాయ చంద్రశేఖర్ రెడ్డి, మిరియాల శ్రీను ,తోట రఘునాధరావు,తోట ఉదయ్, అంచుల విజయ్ కృష్ణ , మందా రవి కుమార్, మొక్కపాడు కోటేశ్వరరావు, అంచులవారిపాలెం శ్రీను, కోమెర బూసి , నీల వెంకయ్య మాదాసు శ్రీను, ఆలా బ్రహ్మయ్య, కారుమంచి శ్రీను నల్లగొర్ల ఆవలయ్య, నల్ల గొర్ల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.


స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

PAY BACK TO SOCIETY SNEHA CLUB

SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

ప్రజాపాలన
సంపాదకీయం
మంగళవారం 27, డిసెంబరు 2022

## కాలం కనుక్కున్న కొత్త దారి

జనాల నుంచి, జన జీవితం నుంచి పుట్టుకొచ్చిన ప్రత్యామ్నాయ రాజకీయ శక్తులు నేడు సంప్రదాయక వామపక్షాలతో జత కడుతున్నాయి. వాటి అనుభవాలను, నిర్మాణ సామర్థ్యాలను కలగలుపుకుని తమ తమ దేశాలలో సరికొత్త ఆర్థిక నమూనాల అమలుకు శ్రీకారం చుడుతున్నాయి. ఇప్పుడిక్కడ మన కళ్ల ముందర జరగనున్నదీ జరుగుతున్నదీ ఇదే. జన జీవితం నుంచి, దాని తాలూకు కష్టనష్టాల మదింపు, మథనం నుంచి పుట్టుకొస్తోన్న సరికొత్త వ్యక్తులు%ౌ% శక్తులు మన దేశంలోని రాజకీయ యవనికపై సంఘటితపడుతోన్న%ౌ% మించి పడితీరాల్సిన పరిస్థితి నేటిది..!!ఒక రాజకీయ పక్షంగా బీజేపీ నేడు తిరుగులేని శక్తిగా పైకి కనబడుతోంది. దానిని ఎదుర్కొని, అధిగమించడం అసాధ్యమైనదిగా అనిపించే పరిస్థితి ఏర్పడింది. వివిధ రాష్ట్రాలలో లేదా స్థానిక ఎన్నికలలో నిజానికి బీజేపీ పనితీరు అంత గొప్పగా ఏమీ లేకపోయినా ఇది నిజం. అన్ని సంప్రదాయక, రాజ్యాంగ పరిమితులనూ, నిబంధనలనూ ఉల్లంఘిస్తూ అయినా సరే బీజేపీ తన రాజకీయ ఆధిపత్య స్థానాన్ని పదిలపరచుకుంటోంది. ఈ క్రమంలోనే ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ పార్టీ నాయకత్వం తన ప్రతిఘటనను నిర్లిప్తంగానూ, అర్ధ మనస్కంగానే నిర్వహిస్తోన్నా అది అనేక రాష్ట్రాల ఎన్నికలలో గణనీయంగానే ప్రజల ఆదరణను పొందుతోంది. దీనికి కారణం గతంలో అది యూపీఏ 1, యూపీఏ 2 ప్రభుత్వాలలో అనుసరించిన అనేక సంక్షేమ విధానాలు. ఈ విధానాల ముద్ర దేశంపై ఇప్పటికీ బలంగానే ఉంది. కాబట్టి నేడు బీజేపీ హయాంలో 'ఉచితాల' వ్యతిరేకత పేరిట నీరుకార్చివేయబడుతోన్న సంక్షేమ పథకాల నేపథ్యంలో, ప్రజానీకానికి మరలా కాంగ్రెస్ సంక్షేమ యుగం మెరుగైనదిగానూ%ౌ% ఉత్తమమైనదిగానూ కనపడడం ఆశ్చర్యమేమీ కాదు. అందుచేతనే నేడు కాంగ్రెస్‌కు లభిస్తోన్న మద్దతులో సింహభాగం దేశంలోని కుటుంబీకులలో, ఆర్థిక నిర్వహణా బాధ్యత, భారం తమ భుజాలపై ఉన్న వారి నుండి అత్యధికంగా వస్తోంది. కాగా, ఇంకా సమాజంలోని ఆర్థిక పార్శ్వంలోకి పెద్దగా అడుగుపెట్టని, ఒక రకంగా పైలాపచ్చీసు, ఏ బాధ్యతలూ లేని తరంలో కాంగ్రెస్‌కు పెద్దగా మద్దతు లేదు. నిజానికి, ఈ వర్గం వారిలో (ముఖ్యంగా యువజనులు) బీజేపీకి బలమైన మద్దతు, పునాది ఉంది. కానీ కాంగ్రెస్ నాయకత్వం స్థూలంగానూ, లేదా ప్రస్తుతం రాహుల్ పాల్గొంటోన్న భారత్ జోడో యాత్ర క్రమంలోనూ నిర్వచించేందుకు కష్టసాధ్యమైన అస్పష్ట, అధివాస్తవిక భావాలు, ఆలోచనలు అయిన ప్రేమ, లౌకిక వాదం, ప్రజాస్వామ్యం (51:49 తీరులో) వంటి వాటిపైనే తన కేంద్రీకరణనూ, దృష్టినీ పెడుతున్నది. మనం ఇక్కడ గమనించవలసిన అంశం ఒకటి ఉంది. అది, గత 75 సంవత్సరాల స్వాతంత్ర్య భారత చరిత్ర యావత్తూ పాలక, ప్రతిపక్షాల పోరుకు కేంద్ర బిందువుగా ఈ 'ప్రజాస్వామ్యం' భావన ఉంది. అందుచేతనే నేటికీ భారత రాజకీయాలలో 1970లలో ఇందిరాగాంధీ విధించిన ఎమర్జెన్సీ చాలా పెద్ద, కీలక విభజన రేఖ, ప్రచారాంశంగా ఉంది. అయితే, ఈ ప్రజాస్వామ్య భావన మీద, తమ జీవితాలను మెరుగుపరచగలగడంలో దాని వైఫల్యం మీద, దేశంలోని అత్యధిక మంది ప్రజానీకానికి అపనమ్మకం ఇప్పటికే ఏర్పడింది. ఈ క్రమంలోనే, ఈ 'ప్రజాస్వామ్యం', 'లౌకికవాదం' భావనల స్థానంలో బీజేపీ, మోదీలు ప్రవచించే 80:20 (హిందూ, ముస్లిం) తాలూకు నూతన అధిక సంఖ్యాక భావన చొరబడగలిగింది. పైగా, ఈ రకమైన 80:20 విభజన ప్రజాస్వామిక భావన తాలూకు 51:49 విభజన రేఖకంటే మరింత స్పష్టంగానూ, జనాలు తమ కళ్లముందు 'వాస్తవ' రూపంలో దర్శించగలిగినదిగానూ కనపడగలగడం దాని తాలూకు బలం. 51:49 కంటే 80:20 అనేది వాస్తవంగా అది ఎంత నిర్హేతుకమైనది అయినప్పటికీ, అది మరింత మెరుగైన (అధిక సంఖ్యాకుల మద్దతు గల) ప్రజాస్వామ్య రూపంగా కనపడడం ఆశ్చర్యం కాదేమో..!! కాబట్టి రాహుల్ కావచ్చు, కాంగ్రెస్ కావచ్చు లేదా మన దేశంలోని మరే ఇతర రాజకీయ పక్షం లేదా నేత అయినా కావచ్చు, ప్రస్తుతం 51:49, లౌకికవాద, ప్రజాస్వామిక అమూర్త ఆయుధంతో మోదీ, బీజేపీల 80:20 నిర్దిష్టతను ఎదుర్కోలేకపోతున్నారు. దానితోపాటుగా, స్వయంగా తామే దేశంలో 1991లో తెచ్చిన ఆర్థిక సంస్కరణలకు ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ నేతగా రాహుల్ గాంధీ 180 డిగ్రీల వ్యతిరేక దిశలో ప్రత్యామ్నాయాలను బలంగా ముందుకు తేలేకపోతున్నారు. గతంలోని సరళీకరణ, ప్రైవేటీకరణ, ప్రపంచీకరణ విధానాల పరిధిలోనే కాస్తంత సంక్షేమ విధానాల వక్కాణింపు మినహాయించి, మరే సంపూర్ణంగా భిన్నమైన ఆర్థిక నమూనాను ప్రతిపాదించలేని అశక్తత ఆయనది! బహుశా ఈ లోపం వల్లనే నేడు విఫల 51:49 లేదా లౌకిక ప్రజాస్వామిక విభజనలూ లేదా ఆలోచన స్థానంలో వచ్చి చేరిన 80:20 రేఖను అధిగమించగల మెరుగైన, మరింత నిర్దిష్టమైన విభజన రేఖ లేదా మెజారిటీ జనం తాలూకు అసలు సిసలు ప్రయోజనాలకు ప్రాతినిధ్యం వహించగల ప్రత్యామ్నాయ ఆలోచన ఏదీ కాంగ్రెస్ వద్ద లేదు. కాగా, అటువంటి ప్రత్యామ్నాయాన్ని ముందుకు తేవడం నేడు కాంగ్రెస్‌కు సాధ్యం కాకున్నా నేడు మన దేశం ముందర మరింత నిర్దిష్టమైన, నికరమైన, నిజమైన అధిక సంఖ్యాకుల అనుకూల విభజన రేఖ అయిన 99:1 అవసరం ఉంది. ఇది ఒక్క శాతం లేదా అంతకంటే తక్కువ అయిన దేశంలోని ధనిక వర్గానికి అనుకూలించే ఆర్థిక విధానాలకు ప్రత్యామ్నాయంగా, 99 శాతం లేదా ఆపైన జనాల అనుకూల ఆర్థిక విధానాల నమూనాను ప్రతిపాదించే విభజన రేఖ. కాబట్టి, దేశంలో ఇప్పటికే పెరిగిపోయిన ('%ఖ%' తరహా) ఆర్థిక అసమానతలు, సంపద పంపిణీలో తీవ్ర వ్యత్యాసాల స్థానంలో, జనాలకు మరింత న్యాయమైన, మరింత సమానత్వం గల ఆర్థిక వ్యవస్థను హామీ చేయగల విధాన నమూనా ఇది. కాగా ప్రస్తుతం దేశంలోనూ, ప్రపంచంలోనూ కూడా పెరిగిపోయిన%ౌ% రోజు రోజుకూ మరింత తీవ్రతరమవుతోన్న ప్రజల ఆర్థిక కడగండ్లు, నిరుద్యోగం, ధరల పెరుగుదలల క్రమంలో రానున్న అనతికాలంలోనే ఈ 99:1 విభజన రేఖ అనివార్యంగా నేటి బలీయమైన విభజన రేఖ అయిన 80:20 కంటే కూడా వేగంగానూ%ౌ% బలంగానూ జనాలలో పరివ్యాప్తం కాగలదు. దీనికి మరొక ప్రధాన కారణం 80:20 లాగానే%ౌ% నిజానికి దానికంటే మరింత నికరంగా, నిర్దిష్టంగా, ప్రస్ఫుటంగా జనాల కళ్ల ముందర కనపడగల సామాజిక, ఆర్థిక అడ్డు గీత ఈ 99:1. సంపదను ప్రదర్శించుకోవడం, ధనికుల విలాసవంతమైన జీవిత సరళి, ఖరీదైన పెళ్లిళ్లు, ఆడంబరమైన అలంకారాలు, లగ్జరీ కార్లు, విల్లాలు తదితరం అన్నీ ఒక ప్రక్కన, వేగంగా దిగజారిపోతోన్న ఆర్థిక స్థితిగతుల అత్యధికుల జీవితాలు మరో పక్కన, ఈ విభజన రేఖను రాను రానూ మరింత బలంగా గీస్తాయి.కానీ, గతం తాలూకు అలవాటు బలం వల్ల ప్రతిపక్ష పాత్రను కేవలం రాజకీయ పక్షాల ఏకీకరణ లేదా పునరేకీకరణలు గానూ లేకుంటే పదేపదే వాడడం వల్ల పలచబడి నీరసించిన 'ప్రజాస్వామ్యం లేదా లౌకికవాదం' వంటి పదజాలాన్ని మరింత బలంగా అంటిపెట్టుకుంటూ పలవరిస్తూ పోతే ఏదో ఒక శుభోదయాన పాలక బీజేపీని పక్కకు తోసేసి తిరిగి మరలా పాలనాపగ్గాలను చేపట్టగలం అనే భ్రమల వల్ల నేటి వరకు దేశంలో కొత్త ఆలోచనల, పరిష్కారాల ప్రత్యామ్నాయ గాలులు పైచేయి సాధించలేదు.

# సవాళ్లకు సిద్ధంచేసిన 2022




వచ్చే ఆదివారానికి మనం 2023లో ప్రవేశిస్తాం. అది ఎన్నికల సంవత్సరం కూడా అవుతుంది. లోక్‌సభ ఎన్నికలూ 2024 మొదట్లోనే పూర్తి కావాలి. పాలక పార్టీలన్నీ ఎన్నికల జ్వరంలో మునిగిపోయాయి. నిజానికి ఇప్పటికే ఆ వాతావరణం చూస్తున్నాం. వివాదాలు పరాకాష్టకు చేరాయి. రాజకీయ సామాజిక జీవితంలోని ప్రతిరంగమూ ప్రకంపనలకు గురయింది. గతంలో ఎంత చెప్పినా అర్థం కాని అంశాలు ఇప్పుడు కొంత బోధపడుతున్నాయి. కోల్‌కతాలో అంతర్జాతీయ చలనచిత్రోత్సవంలో బిగ్ బి అమితాబ్ బచన్ దేశంలో ప్రాథమిక హక్కుల పరిస్థితి గురించి, భావస్వేచ్ఛ గురించి ఆవేదన ప్రకటించడం అందులో ఒకటి. గోవా చిత్రోత్సవంలో జ్యూరీ చైర్మన్ ఇజ్రాయిలీ దర్శకుడు లిపిడ్ 'కాశ్మీర్ ఫైల్స్' కేవలం చవకరకం ప్రచార చిత్రమని ధైరంగా కొట్టిపారేయడం మరొకటి. అత్యున్నత న్యాయస్థానం పౌరహక్కుల రక్షణ చేయలేకపోతే మేమెందుకని కేంద్రాన్ని ప్రశ్నించడం ఇంకోటి. ఈ మూడు సందర్భాలు కూడా దేశం ముందున్న ప్రధాన సవాలును సూటిగా చెబుతున్నాయి. తెలుగునాట చూస్తే గురజాడ పురస్కారాన్ని ఛాందస ప్రవచనకారులకు ఇవ్వడంపై విస్తృత స్థాయిలో నిరసన వ్యక్తం కావడం పునరుద్ధరణవాద శక్తులపై ప్రగతివాదుల కదలికను చెబుతుంది. ఇదే సమయంలో సినిమా రంగంలో మతతత్వ భావాలతో కూడిన పునరుద్ధరణవాద సినిమా ప్రపంచ స్థాయికి చేరడం ఆందోళనా పెంచుతున్నది. మీడియా మోడియాగా మారే క్రమం కొనసాగింది. ప్రత్యామ్నాయంగా ఉండాల్సిన సోషల్ మీడియాను కూడా పెద్ద పార్టీలు, వ్యాపార శక్తులు పక్కదోవ పట్టిస్తున్నాయి.

మార్కెట్ శక్తుల చెలగాటం ప్రపంచ కుబేరుల జాబితాలోని భారతీయ మహా సంపన్నులు లక్షల కోట్లకు ఎగబాకడం శరవేగంగా జరిగింది. బ్యాంకులు వారికి 13 లక్షల కోట్లకు పైగా కట్టబెట్టిన ఉదంతం అధికారికంగానే వెల్లడైంది. ఇక విశాఖ ఉక్కు బేరం కొనసాగుతున్నది. స్వయంగా కేంద్ర నేతలు ఖండించినా సింగరేణి గనులలో కొంత భాగం వేలానికి పెట్టడం ఈ కాలంలోనే జరిగింది. ఓడరేవులు, గనులు, విమానాశ్రయాలు అన్నీ ప్రయివేటు చేతుల్లోకి వెళుతున్నాయి. సంఘ పరివార్ మతతత్వం మార్కెట్ శక్తుల విశృంఖలత కలగలసిన మోడీ పాలన ఈ ఏడాది మరింత వెర్రితలలు వేసింది.

ఎన్నికలలో కొత్త పరిణామాలు

దేశం వివిధ ప్రాంతాలలో ఏడు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు జరిగితే బిజెపి అయిదు తెచ్చుకుంది. గుజరాత్‌లో కాంగ్రెస్ బలం మూడో వంతుకు పడిపోతే బిజెపి బలం బాగా పెంచుకొంది. హిమాచల్ ప్రదేశ్‌లో కాంగ్రెస్ విజయం కొంత ఊరట, ఢిల్లీ మునిసిపల్ ఎన్నికలలో విజయం, అంతకు ముందు పంజాబ్‌లోనూ అధికారం చేపట్టి గుజరాత్‌లో 13 శాతం ఓట్లు తెచ్చుకోవడంతో ఆప్‌కు జాతీయ హోదా లభించింది. బిజెపిని ప్రధాన ప్రత్యర్థిగా ప్రకటించకుండా మామూలు మాటలకే ఆప్ రాజకీయ విధానం పరిమితమవడం సందేహాలు కలిగించింది. కేరళలో సిపిఎం రెండోసారి విజయం సాధించి సుదీర్ఘకాల వరవడిని మార్చింది. బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ ఈ ఏడాదిలో బిజెపితో తెగతెంపులు చేసుకుని మళ్లీ తేజస్వి యాదవ్ ఆర్జేడీతో కలిశారు. బిజెపిపై తీవ్ర విమర్శలు చేయడం మొదలెట్టారు. టిఆర్ఎస్‌ను బిఆర్ఎస్‌గా మార్చి మోడీ విధానాలపై విరుచుకుపడుతున్న తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ బీహార్ వెళ్లినపుడు కూడా ఈ ప్రసక్తి రాగా ఆయన దాటవేశారు. కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి కుమారస్వామి కెసిఆర్‌తో నడుస్తున్నారు. బిఆర్ఎస్ ఎ.పి కి విస్తరించాలని చూస్తోంది.

ప్రాంతీయ పార్టీల పాట్లు

మరో వంక తెలంగాణలో అస్త్ర సన్యాసం చేసి ఎ.పి కే పరిమితమైన చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీ ఖమ్మం సభతో పున:ప్రారంభం చేశారు. ఆరెస్సెస్ బాధ్యులొకరు ఇచ్చిన సలహా మేరకే చంద్రబాబు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇది ఎ.పి ఎన్నికలలో బిజెపితో మెప్పు కోసమేనని కూడా చెబుతున్నారు. అయితే వచ్చే ఎన్నికల్లో పవన్ కల్యాణ్‌తో కలిస్తేనే తమకు గట్టి మెజార్టీ వస్తుందని టిడిపి అంతర్గత సర్వే తేల్చిందని ఆ పార్టీ వర్గాలు అంటున్నాయి. ఏమైనా టిడిపి రాజకీయం అక్కడే పరిభ్రమిస్తున్నది. మరోవైపున వైఎస్ షర్మిల తెలంగాణలో పార్టీ పెట్టడం కూడా రాజకీయ ప్రశ్నలకు దారితీసింది. వైసీపీ ప్రభుత్వం బిజెపికి కేంద్రంలో అనుకూలంగా వుంటూనే తెలంగాణపై ఆసక్తి లేదని ప్రకటించింది. జనసేన పవన్ కల్యాణ్ ఇప్పటికీ ఓట్లు చీలనివ్వబోనని ఒకసారి, ప్రజల మద్దతు వుంటే తనే ముఖ్యమంత్రి అవుతానని మరోసారి రకరకాలుగా మాట్లాడుతూ తమ శ్రేణులనూ ఇతరులనూ కూడా తికమక పెట్టారు. ప్రధానంగా కాపులను తమ వైపు తిప్పుకోవడానికి వివిధ రాజకీయ పార్టీలు తమతమ వ్యూహాలతో హంగామా చేస్తున్నాయి. ఇతరత్రా కూడా కుల రాజకీయాలు బాగా పెరిగాయి. తెలంగాణ ఎ.పి మళ్లీ కలిసే అవకాశముంటే తాము ముందుంటామని వైసీపీ చేసిన ప్రకటన, దానిపై తెలంగాణ నేతల దాడి మరోసారి విభజన రోజులను గుర్తు చేసింది. ఎ.పి ప్రభుత్వం విభజన సమస్యల పరిష్కారంలో జాప్యంపై సుప్రీం కోర్టులో తెలంగాణపై కేసు వేసింది. మూడు రాజధానుల బిల్లు ఉపసంహరణ ఆరు నెలల గడువులోపు అమరావతినే కట్టాలంటూ ఎ.పి హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీం కోర్టు ఆ మేరకు నిలిపేసింది. మార్గదర్శికీ వైసీపీకి ఘర్షణ పునరావృతమైంది. తెలంగాణలో బిఆర్ఎస్ ఎంఎల్ఎల కొనుగోలుకై బిజెపి దళారులు దిగిపోవడం సంచలనం సృష్టించింది. మునుగోడు ఉప ఎన్నికలలో కమ్యూనిస్టుల మద్దతుతో బిఆర్ఎస్ గట్టెక్కడమే గాక భవిష్యత్ సమీకరణాలను గురించి ప్రశ్నలు లేవనెత్తింది. కెసిఆర్ కుమార్తె కవితను ఢిల్లీ ఉప ముఖ్యమంత్రితో పాటు లిక్కర్ స్కామ్ ఛార్జిషీట్‌లో చేర్చడం, వైసీపీ ఎం.పి విజయసాయిరెడ్డి దగ్గర బంధువులను దాంట్లో ముద్దాయిలుగా చేర్చడం దేశం దృష్టిని ఆకర్షించింది.

అంతర్జాతీయ రంగంలో..

అంతర్జాతీయంగా ఫిబ్రవరిలో మొదలైన రష్యా, ఉక్రెయిన్ యుద్ధం కొనసాగుతూనే వుంది. భారతదేశం యుద్ధ విరమణ జరగాలంటూనే రష్యా దగ్గర చమురు కొనే హక్కును నిలబెట్టుకుంది. జి20 నాయకత్వం దేశానికి రావడం, దానిపై ప్రధాని అఖిలపక్ష చర్చ నిర్వహించడం బట్టి చూస్తే ఎన్నికలలో దీన్ని ప్రధాన ప్రచారాస్త్రంగా చేసుకోవడం తథ్యమని స్పష్టమైంది. భారత చైనా సరిహద్దులలో కొన్ని ఘర్షణలు పునరావృతమైనా రెండు దేశాలు వాటిని శ్రుతి మించకుండా జాగ్రత్త పడ్డాయి. ఈ విషయంలో బిజెపి దాగుడుమూతలు ఒకవైపు, కమ్యూనిస్టేతర ప్రతిపక్షాల అతి స్పందన మరోవైపు, మీడియా అత్యుత్సాహం ఇంకోవైపు వివాదాన్ని పెద్దగా చూపుతున్నా అదే సమయంలో ఇరుదేశాల సంప్రదింపులు కూడా కొనసాగుతున్నాయి. చైనా అధ్యక్షుడుగా సీ జిన్ పింగ్ మరోసారి ఎన్నిక కావడం గురించి బడా మీడియా ఉధృత కథలువదలినా చైనా కమ్యూనిస్టు పార్టీ మహాసభ వాటిని వమ్ము చేసింది. ఇప్పుడు మళ్లీ కరోనా ఆంక్షలపై తిరుగుబాటు అనీ, వాటిని సడలించిన తర్వాత విచ్చలవిడిగా కరోనా విజృంభణ అని గతంలో లాగే విపరీత ప్రచారం కొనసాగుతోంది. గొప్ప సంపదగా ప్రచారమైన క్రిప్టో కరెన్సీ ఇంతలోనే కూలిపోయింది. రిజర్వుబ్యాంకు భారతీయ డిజిటల్ నోట్‌ను లాంచనంగా విడుదల చేసింది. కరోనా కాలంలో ఎన్నో ఒడుదుడుకులు చూసిన ఐ.టి రంగంలో 2008 మాంద్యాన్ని మించిన తొలగింపులు ఖాయమంటున్నారు. దేశంలో కోవిడ్ వేరియంట్ ప్రవేశం ఘటనలు పెరగడంతో గతానుభవాల నేపథ్యంలో తీవ్రమైన సందేహాలు అలుముకుంటున్నాయి. ప్రధాని మోడీ తనదైన శైలిలో భిన్న సంకేతాలు ఇస్తూ ఉత్కంఠ పెంచుతున్నారు.

వివిధ రంగాల పరిస్థితి

మత సామరస్యంపైనా లౌకిక వాదుల పైన దాడులు ఈ కాలంలో పెరిగాయి. ప్రార్థనా స్థలాల చట్టం-1991 వున్నా కాశీ, మధుర మందిరాలపై కోర్టులు విచారణ చేశాయి. కాశ్మీర్‌లో 370 రద్దు, పౌరసత్వ సవరణచట్టం సమీక్ష, ఎన్నికల బాండ్లు, ప్రధాన ఎన్నికల కమిషనర్ నియామకంలో లొసుగులు, నగదు రద్దు నిర్ణయం సమీక్ష వంటి కేసులన్నీ ఇంకా విచారణలోనే వున్నాయి. బిజెపి యేతర పార్టీలపై ఇ.డి, ఐ.టి, సిబిఐలను ప్రయోగించే త్రిశూల వ్యూహం తీవ్రంగానే అమలైంది. రాష్ట్రాలకు నిధుల కోత, హక్కులపై కేంద్రం దాడి మరింత ఉధృతమైంది. గవర్నర్ల జోక్యం పరాకాష్టకు చేరింది. న్యాయ వ్యవస్థ స్వతంత్ర ప్రతిపత్తిని దెబ్బ తీసే ప్రయత్నం పెద్ద ఎత్తున సాగుతున్నది. సుప్రీం కోర్టు ఈ ఏడాదిలో ముగ్గురు ప్రధాన న్యాయమూర్తులను చూసింది. ప్రజల తరపున పోరాడే కొద్ది మందికి ఉపశమనం లభించినా అనేక మంది నిర్బంధంలోనే వున్నారు.

భారతీయ సినిమా రంగం కరోనా దెబ్బ నుంచి కోలుకుని మళ్లీ ఉత్సాహం పుంజుకోవడమేగాక ఓటిటి ప్రభావం పెరిగింది. సినిమా రంగంలో ఆర్ఆర్ఆర్, పుష్ప, కెజిఎఫ్2, కాంతార...వంటివి అంతర్జాతీయ రికార్డులు సాధించి బాలీవుడ్‌నే గాక హాలీవుడ్‌ను కూడా కుదిపేశాయి. కాకుంటే మొదట ప్రస్తావించుకున్నట్టు వీటిలో పునరుద్ధరణవాద ధోరణులూ పెరిగాయి. కొద్దో గొప్పో సామాజిక న్యాయ భావనను, దిగువ వర్గాల అభ్యున్నతిని చెప్పిన దర్శకులు కూడా వ్యాపార అవసరాల కోసం వాతావరణంలో ఇమిడిపోవడం కోసం ఇటాటి సినిమాలకు పట్టం కట్టడం ఆందోళనకరం. హీరో కృష్ణ, కృష్ణంరాజు, సత్యనారాయణ వంటి దిగ్గజాలు ఈ ఏడాది దూరమైనారు. మధురాంతకం నరేంద్ర నవలకూ వారాల ఆనంద్ అనువాదానికి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డులు దక్కడం హర్షం కలిగించింది. వివిధ రంగాల్లో ప్రతిభావంతులు, యువశక్తులు ప్రతికూల పరిస్థితులలోనూ పలు విజయాలు సాధించారు.

విపరీతంగా పెరిగిన నిరుద్యోగం, పెరిగే ద్రవ్యోల్బణం, అధిక ధరల పోటు వీటి మధ్య మోడీ సర్కారు గొప్పలు కుప్పకూలుతున్నాయి. పాలక వర్గాలు తమ జీతభత్యాలపైనా గతంలో సాధించుకున్న హక్కుల పైనా ఉపాధి, ఉద్యోగ భద్రతలపైనా చేస్తున్న దాడులను కార్మికవర్గం గట్టిగా ప్రతిఘటించింది. గత ఏడాది మోడీ హామీలతో తీవ్ర ఆందోళన విరమించిన రైతాంగం హామీలు వమ్ము చేసిన కేంద్రం పై మరోసారి పోరాడేందుకు సిద్ధమవుతున్నారు. మహిళలు తమపై కొనసాగుతున్న దాడులనూ అవకాశాల నిరాకరణనూ నిరసిస్తూ ఆందోళన బాట పడుతున్నారు. చివరగా ముంచుకొస్తున్న కరోనా ముప్పును ఎదుర్కోవడానికి ప్రతి ఒక్కరూ సన్నద్ధమవుతున్నారు. అందుకే అనేక విధాల 2022 కొత్త సవాళ్లకు సమాయత్తం చేసిన కాలంగా మిగిలిపోనుంది.

## మనుషులు చేసిన దేవుళ్ళు

ఇప్పుడు మనిషి ఒక్కడే
దేవుళ్లే అనేకం
కులానికి ఒక దేవుడు
మతానికి మరో దేవుడు
వర్గానికి ఇంకో దేవుడు

ఆకలి కడుపుతో
మనిషి సతమతమౌతుంటే
మొదటి నైవేద్యం దేవుడికి
చింపిరి బట్టలు మనిషివైతే
పట్టువస్త్రాలు దేవ దేవునికి
కళ్ళముందున్న ఆకలి తీరదు
గర్భగుడిలో కదలలేని దేవునికి మాత్రం
అంగ రంగ వైభోగాలు !

మన చుట్టూ ఎందరో అభాగ్యులున్నా
సాయం చేసే చేతులు సున్నా
పాప భీతితో మాత్రం
దేవుని హుండీకి చేరే నజరానా
గుడిమెట్లపైనే ఆకలి చూపుల హైరానా

హుండీలో నక్కిన నోటు
చేరునా ఆకలి కడుపుల వరకూ
మనష్యుల్ని మరచిన మనసులకు
మనుషులు చేసిన దేవుళ్ళకే అగ్ర
తాంబూలం
సిగ్గుచేటు..!

- మహబూబ్ బాషా చిల్లెం



## గోవర్ధనగిరిమెట్ట లో క్రీస్తు రాజు మందిరం వద్ద క్రీస్తు పుట్టినరోజు వేడుకలు



కొవ్వూరు:ప్రజాపాలన ప్రతినిది :తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు మండలంలోని గోవర్ధనగిరి వెంట్ట లోక్రీనస్తు రాజు మందిరం వద్ద పాస్టర్ సామియేలు దంపతులచే క్రీస్తు రాజు ఆలకమిటీ యూత్%ద%ఆర్.సి.యం యూత్ ఆధ్యర్యంలో క్రీస్తు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు,ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గౌరీపట్నం నిర్మలగిరి మాత పుణ్యక్షేత్రం డైరెక్టర్ ఫా: ఎస్ జాన్ పీటర్ దివ్య బలి పూజ సమర్పించారు,ఈకార్యక్రమంలో సహాయ ఫాదర్స్ రాకేష్,కళ్యాణ్,కార్యక్రమానికి అతిథిగా తిగిరిపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు.పేదవారికి దుప్పట్లు, చీరలు పంచారు,ఫాస్టర్స్ ప్రసాద్, రత్నరాజు ,పాల్గొన్నారు,కమిటీ ప్రెసిడెంట్ వరిగేటి దిలీప్ కుమార్,వైస్ ప్రెసిడెంట్ తిగిరిపల్లి పండు,క్యాష్ మేనేజర్ వరిగేటి రాజేష్, గెడ్డం రాజమణి,సెక్రటరీ వరిగేటి సురేష్, ఉదయ్,మెంబెర్స్ కొడమంచిలి వెంకీ,కొక్కిరపాటి రాజు,సండే స్కూల్ టీచర్ వరిగేటి,ఇందు,మరియూ గ్రామ పెద్దలు, పాల్గొన్నారు.

## జవాబుదారీ పాలన చేస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి: ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



నందిగామ డిసెంబర్ 26 ప్రజాపాలన ప్రతినిధి:మండ లంలోని కమ్మవారిపాలెం గ్రామంలో గడపగడపకు మ న ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సోమవారం ఉ దయం ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రజల సమస్యలను శా సనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్రావు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ వైయస్ జగన్ మోహన్ రెడ్డి పై నమ్మకంతో ఓట్లు వేసి ముఖ్యమంత్రిగా గెలిపించిన ప్రజల నమ్మ కాన్ని వమ్ము చేయకుండా ప్రభుత్వాన్ని నేరుగా ప్రజల ఇళ్ల ముంగిటకే తీసుకువెళ్లి సంక్షేమ పథకాలను అం దజేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ స ర్పంచ్ పెంటమాల నిర్మల-రాజేంద్ర, మాజీ సర్పంచ్ వే ల్పుల కిషోర్, ఎంపీటీసీ పెసరమల్లి రమాదేవి-స్టాలిన్, మండల కన్వీనర్ శివ నాగేశ్వరరావు, నాయకులు చంద్ర కోటేశ్వరరావు, జంపాని సుబ్బారావు , వైఎస్ఆ ర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు ,తదితరులు పాల్గొన్నారు

## భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో కుట్టు మిషన్లు పంపిణి



పొన్నూరు డిసెంబర్26( ప్రజాపన్న ప్రతినిధి) మానవసేవే మాధవసేవ అని ప్రబోధించిన భగవంతుడు భగవాన్ శ్రీ సత్యసాయిబాబా అని భగవాన్ శ్రీ సత్య సాయి సేవా సమితి కన్వీనర్ నన్నపనేని ఉత్తేజ్ కుమార్ అన్నారు. గుంటూరు జిల్లా నిడుబ్రోలు లోని భగవాన్ శ్రీ సత్య సాయి బాబా ఆలయంలో కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. భగవాన్ శ్రీ సత్య సాయి బాబా ప్రభోదించిన మార్గాన్ని అనుసరిస్తూ గత 26 సంవత్సరాల నుండి అనేక సేవా కార్యక్రమాలను సమితి ద్వారా నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో అవసరమైన మహిళలకు 50 వేల రూపాయలు ఖరీదు చేసే కుట్టుమిషన్లను అందజేశారు. గత 11 సంవత్సరాల నుండి ప్రతినెల 9 మంది నిరుపేద లకు నెలకు సరిపడా నిత్యవసర సరుకులు అందజేస్తున్నామని పేర్కొన్నారు. ఈ నెలలో అమృత కలశాల వితరణ గుంటూరు జిల్లా సత్యసాయి సేవా సంస్థ ఇంచార్జి మహిళా విభాగం శిరీష ,పురుష సేవాదళ్ విభాగం అధ్యక్షుడు రోసారావు అందజేసి పాల్గొన్నారని వారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ట్రెజరర్ మల్లంపాటి నాగవల్లి, భగవాన్ శ్రీ సత్య సాయి బాబా సేవా సమితి సభ్యులు, భక్తులు, మహిళలు పాల్గొన్నారు .

# మూడు చక్రాల సైకిళ్లను పంపిణీ చేసిన కలెక్టర్. హిమాన్సు శుక్లా



అమలాపురం డిసెంబర్ ప్రజాపాలన ప్రతినిధి.:నూతనంగా ఏర్పడిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో గత పది మాసాలుగా ప్రతి సోమవారం జిల్లా స్థాయిలో నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక స్పందన కార్య క్రమంలో మూడు చక్రాల సైకిళ్ల అవసరం ఉ న్న దివ్యాంగుల కోరిక మేరకు తక్షణమే స్పందించి జిల్లా విభిన్న ప్రతిభా వంతులు వయోవృద్ధుల సహాయ సంస్థ ద్వారా ఉచితంగా అడిగిన వెంటనే మూడు చక్రాల సైకిళ్ళను జిల్లా కలెక్టర్ హిమాన్సు శు క్లా జిల్లా జాయింట్ కలెక్టర్ ధ్యానచంద్రలు అందిస్తూ దివ్యాం గులపట్ల మానవతను చాటుకుం టున్నారు. ఇదే పందాలో సోమవా రం కాట్రేనికోన మండలం వేటపా లెం గ్రామానికి చెందిన 55 సంవ త్సరాలు వయస్సు కలిగిన దివ్యాంగురాలు గుంటూరు సత్యవతి పుట్టుకతోనే కాళ్లు చచ్చుబడిపోవ డంతో ఆమెకు మూడు సంవత్సరాల క్రితం కాకినాడ జిల్లా కేంద్రంలో మూడు చక్రాల సైకిల్ అందించారని ఆ సైకిల్ పూర్తిగా పాడైపోవడంతో కొత్త సైకిల్ ఇప్పించాలని స్పందన కార్యక్ర మం లో కోరగా జిల్లా కలెక్టర్ స్పందించి వెంటనే విభిన్న ప్రతిభా వంతులు వయోవృద్ధుల సంక్షేమ మరియు సహాయ సంస్థ ద్వారా ఉచితంగా రూ.8 వేలు విలువచేసే మూడు చక్రాల సైకిల్ మంజూరు చేసి ఉచితంగా ఆమెకు అందించా రు. ఈ సందర్భంగా దివ్యాంగురాలు గుంటూరు సత్యవతి స్పందనను తెలియజేస్తూ ప్రభుత్వం దివ్యాం గురాలైన తనకు దివ్యాంగ పెన్షన్ ఇప్పించడంతోపాటు వెంటనే మూడు చక్రాల సైకిల్ అందించడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపా రు. అదే విధంగా అధికారులు కూడా దివ్యాంగుల సమస్యల పట్ల ఎంతో సానుకూ లంగా స్పందించి మానవతా దృక్పథంతో ముందుకు సాగడం అభినందనీయమన్నారు. నూతనంగా జిల్లా ఏర్పడిన పది మాసాల నుండి ఈ విభిన్న ప్రతిభావంతులైన దివ్యాంగులు వారి యొక్క సామాజిక అవసరాల నిమిత్తం స్పందన కార్యక్రమాన్ని ఆశ్రయించడంతో వారి యొక్క అవసరాలపై మానవతా దృక్ప థంతో స్పందిస్తూ ఎప్పటికప్పుడు శాఖాపరమైన చర్యలు చేపట్టి ఆదుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. కొందరికి పుట్టుకతోనో, వ్యాధుల ద్వారానో లేక ప్రమాదాల కారణం గానో అంగవైకల్యం సంభవి%శీ%చి అంగ లోపంతో వికలాంగులుగా మార తారని. వీరికి చేయూత నందిస్తూ ఆదుకోవాల్సిన బాధ్యత సమా జంలో అందరిపై ఉ ందన్నారు ప్రభుత్వ పరంగా కూడా వీరి సంక్షేమానికి పలు కార్యక్రమాలు తోపాటు ఉద్యోగ అవకాశాలు కల్పనలో రాయితీలు, స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు .శారీరక వైకల్యం, కండరాల బలహీనత మరుగుజ్జు,,అంధత్వం, వినికిడి లోపం, భాష వైకల్యం, మానసిక వైకల్యం, బుద్ధి మాన్యత వికలాం గులుగా రూపాంతరం చెందుతు న్నారన్నారు. పుట్టుకతో వచ్చే వంశపారంపర్యంగా వ్యక్తి పుట్టినప్పటి నుండి శారీరక వైకల్యం కలిగి ఉంటారని, శారీరక వైకల్యం అనేది ఒక వ్యక్తి యొక్క శరీరంలోని ఒక భాగాన్ని ప్రభావితం చేస్తుందని, మానవతా దృక్పథంతో వారిని సమాజ అభివృద్ధిలో వారిని ప్రోత్సహిం చడమే మన ప్రథమ కర్తవ్యం ప్రభుత్వ బాధ్యతోపాటుగా సమాజంలో ఉన్న మనుషులు స్వచ్ఛంద సేవా సంస్థలు సహకారం ఎంతో అవసరమన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ వంగవీటి మోహన్ రంగా 34వ వర్ధంతి



సత్తెనపల్లి ప్రజాపాలన :ముందుగా సత్తెనపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ యాదవ్ గారు మరియు జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వరరావు గారు మరియు ముఖ్య నాయకులు కార్యకర్తల ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించడం జరిగింది...అనంతరం సత్తెనపల్లి పట్టణ కాపు యువత ఆధ్వర్యంలో వడ్డవల్లి రంగా గారి విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది...ఈ సందర్భంగా శ్రీనివాస్ యాదవ్ గారు మాట్లాడుతూ పేదల అభ్యున్నతి కోసం ప్రజా పోరాటాలు చేసిన వంగవీటి మోహన రంగాన్ని ఆదర్శంగా తీసుకొని నేటి యువత పనిచేయాలని అన్నారు..అనంతరం జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వరరావు గారు మాట్లాడుతూ పేదల హక్కుల కోసం కృషిచేసిన వంగవీటి మోహనరంగా మరణించి 34 ఏళ్లు గడిచిన ప్రజల గుండెల్లో నేటికీ ఆయన సాయి చిరస్థాయిగా నిలిచే ఉన్నారని రంగా గారి ఆశయాలను, రంగా రంగా గారి పోరాట స్ఫూర్తిని, తీసుకొని నేటి యువత అంతా కూడా బడుగు బలహీన వర్గాలకు అండగా ఉండాలని మాట్లాడారు.....రంగా గారి వర్ధంతి సందర్భంగా వడ్డవల్లి రంగా గారి విగ్రహం వద్ద 4000 మందికి అన్నదాన కార్యక్రమం జరిగింది, ఈ యొక్క కార్యక్రమంలో జనసేన పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు రంగా గారి అభిమానులు పాల్గొన్నారు.....

## ఘనంగా సిపిఐ 98వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు

**అరుణ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న మండల పార్టీ కార్యదర్శి సైదాసహాయ కార్యదర్శి వెంకట శివయ్య**




కారంపూడి..డిసెంబర్26...ప్రజాపాలన...ప్రతినిధి... మండలంలోని అన్ని పల్లెలలో అరుణ పతాకం రెపరెపలాడింది. సోమవారం భారత కమ్యూనిస్టు పార్టీ 98వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మండల కేంద్రమైన కారంపూడి లోని బస్టాండ్ సెంటర్, ఆదినారాయణ కాలనీ, ఆదినారాయణ స్తూపం వద్ద అరుణ పతాకాన్ని పార్టీ మండల కార్యదర్శి షేక్ సైదా, సహాయ కార్యదర్శి కూరాకుల వెంకట శివయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సైదా మాట్లాడుతూ దేశ స్వాతంత్ర సాధన ఉద్యమంలో కమ్యూనిస్టులు కీలకపాత్ర పోషించారాన్నారు. దేశంలోని అన్ని వర్గాల కార్మిక, కర్షక, బడుగు బలహీన వర్గాల ప్రజానీకం సమస్యలపై సిపిఐ పార్టీ ఎన్నో ఉద్యమాలు చేసిందని, ఇంకా చేస్తుందన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ ప్రజా సమస్యల పరిష్కారానికె పాలకవర్గంపై నిరంతరం పోరాటాలు చేయడం ద్వారా జనం గుండెల్లో చెరగని ముద్ర వేసుకుందన్నారు. పేద ప్రజల కోసం వారికి నీడను కల్పించేందుకు ఇళ్ల స్థలాలు ఇప్పించడంలో సిపిఐ పార్టీ ఎన్నో ఉద్యమాలు చేసిందన్నారు. రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం ఇచ్చిన ఇళ్ల స్థలాలలో ఇల్లు నిర్మించుకునేందుకు ప్రతి ఒక్క లబ్ధిదారుడికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని సిపిఐ పార్టీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది అన్నారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని, కరెంట్, గ్యాస్, పెట్రోల్, నిత్యవసర సరుకులకు పెరిగిన ధరలు తగ్గించాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య నాయకురాలు ఏకే నాగమణి, శశిదేవి, సిపిఐ నాయకులు సుభాని, వెంకటేశ్వర్లు, గాలం శీను, చెన్నయ్య, ఏఐటీయూసీ నాయకుడు నూనె వెంకటేశ్వర్లు, వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పొన్నూరులో కమ్యూనిస్టు పార్టీ 98వ ఆవిర్భావ దినోత్సవం



పొన్నూరు డిసెంబర్26( ప్రజా పాలన ప్రతినిధి) : పొన్నూరు పట్టణం సిపిఐ పార్టీ కార్యాలయంలో సోమవారం కమ్యూనిస్టు పార్టీ 98వ ఆవిర్భావ దినోత్సవం జరిగింది. నియోజకవర్గ సిపిఐ పార్టీ పుప్పాల సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ డిసెంబర్ 26 సిపిఐ పార్టీ వ్యవస్థాపక దినోత్సవమే కాక స్వాతంత్రం కోసం బ్రిటిష్ వలస పాలన విముక్తి నుంచి ప్రజాస్వామ్య రిపబ్లిక్ ఏర్పాటు కోసం జరుగుతున్న ఉద్యమంలో కమ్యూనిస్టులు భాగస్వామ్యులయ్యారని ఆనాటి వారి ఫలితమే నేడు ప్రజలు స్వేచ్ఛ స్వతంత్రులుగా ఉన్నారని పుప్పాల గుర్తు చేశారు. బ్రిటిష్ నిరంకుశ పాలన లో పోరాటం చేసిన కమ్యూనిస్టు నాయకులపై కాన్పూర్ , లాహోర్, మీరట్ కుట్ర కేసులు బనాయించి వారిని యుద్ధ ఖైదీలుగా జైల్లో ఉరి తీసారన తెలిపారు. ఏపీ ప్రజానాట్యమండలి ప్రధాన కార్యదర్శి ఆరేటి రామారావు మాట్లాడుతూ స్వాతంత్రం అనంతరం దున్నేవాడిదే భూమి అనే నినాదంతో పేద ప్రజల భూముల కోసం మహెూద్యమ పోరాటం ఘనత సిపిఐ పార్టీ దేనని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఓవర్ బ్రిడ్జి దగ్గర కమ్యూనిస్టు పతాకావిష్కరణ చేసిన సిపిఎంఎల్ పార్టీ నాయకుడు గోగినేని పరశురామయ్య మాట్లాడుతూ కమ్యూనిస్టు ఉద్యమాల ద్వారా దేశంలో అనేక ప్రజా సంస్కరణలు జరిగాయని పేర్కొన్నారు. ప్రజానాట్యమండలి ఆంధ్రప్రదేశ్ కళాకారులచే విప్లవ గీతాలు ఆలపించారు. కామేశ్వరరావు, గోవిందరాజు, సిపిఐ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వంగవీటి మోహన రంగాకి ఘన నివాళులర్పించిన ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



నందిగామ డిసెంబర్ 26 ప్రజాపాలన ప్రతినిధి:పట్ట ణంలోని అనాసాగరంలో స్వర్గీయ వంగవీటి మోహన రంగా వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి శా సన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రా వు సోమవారం పూలమాలలు వేసి ఘన నివాళుల ర్పిం చారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంగవీ టి మోహనరంగా ఒక కులానికో ,వర్గానికో చెందిన వా రు కాదని అన్ని వర్గాల ప్రజా నాయకుడిని పేర్కొన్నా రు , రాజకీయాల్లోకి వచ్చిన అనంతకాలంలోనే వంగ వీటి మోహన రంగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తె చ్చుకున్నారని , పేద-బడుగు- బలహీన వర్గాలకు ఏ ఆపద వచ్చినా నేనున్నానని ముందుకు వచ్చే మాన వతావాదని చెప్పారు , పేదలకు అండగా ఉండాల నేది దిగవంత నేత రంగా ఆశయమని, రంగా ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు .ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ కౌన్సిల్ సభ్యు లు ,స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు , కా ర్యకర్తలు పాల్గొన్నారు

## శ్రీరాం తాతయ్య అధ్వర్యంలో నిర్విరామంగా 150 రోజులుగా కొనసాగుతున్న అన్నా క్యాంటీన్



జగ్గయ్యపేట డిసెంబర్ 26 ప్రజాపాలన ప్రతినిధి: పట్ట ణంలో పేదవారికి ఆకలి తీర్చే గొప్ప ఉద్దేశంతో తెలు గుదేశం పార్టీ పిలుపునిచ్చిన అన్న క్యాంటీన్ ను పట్ట ణంలో మాజీ ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య ఆధ్వర్యంలో గత 150 రోజులుగా కొనసాగిస్తూ వస్తు న్నారు అదే గ్రామంలో సోమవారం కూడా పేదలకు అ న్న క్యాంటీన్ ద్వారా అన్నదానాన్ని ఏర్పాటు చేశారు సోమవారం నకిరికంటి పాండురంగారావు, లక్ష్మీ ఈశ్వ రి కుమారుడైన నకిరేకంటి శ్రీనివాసరావు పుట్టినరోజు సందర్భంగా వారి భార్య సుజాత, కుమార్తె బిందుప్రీ తి, మనవడు రంగసాయి సోహన్ అభినందనలతో అ న్న క్యాంటీన్లో అన్న ప్రసాదం ఏర్పాటు చేసినారుఈ అన్నదాన కార్యక్రమాన్ని టిడిపి జాతీయ కోశాధికారి జగ్గయ్యపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇ న్చా ర్జి శ్రీ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, శ్రీరాం సాయిప్ర సా ద్, నకిరికంటి పాండురంగారావు కుటుంబ సభ్యులు, ఎలమంచిలి రాఘువ, మైనేని రాధాకృష్ణ, పద్మనాభం కుటుంబరావు ఆధ్వర్యంలో ప్రారంభించారు.ఈ కా ర్యక్రమంలో పేరం సైదేశ్వర రావు, గుంజ నరసయ్య, కేళి నాగేశ్వరరావు, కొర్రకూటి సైదులు, షేక్ షరీఫ్, షేక్ అక్బర్, జై రెడ్డి, సుధాకర్, వెంకయ్య, శ్రీను మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు



## వీధి దీపాలు ఏర్పాటు చేయండి :కౌన్సిలర్ షరీఫ్



దాచేపల్లి ప్రజాపాలన న్యూస్.: దాచేపల్లి నగరపంచాయతీ పరిధిలోని నడికుడి రైల్వేస్టేషన్ వెళ్లే దారి వెంట వీధి దీపాలు గత కొన్ని రోజులుగా వెలగడం లేదు అని, అవి వెలగక పోవడం వలన రాత్రి పూట చిమ్మచీకటిగా ఉండటం వల్ల ప్రయాణికులు, ప్రజలు నడికుడి రైల్వేస్టేషన్ కు రావాలంటేనే విషసర్పాలు, వలన అదేవిదంగా దొంగతనాలు జరిగే ప్రమాదం ఉన్నదని, ప్రయాణికుల కోసం వీధి దీపాలు ఏర్పాటు చేయాలనీ అని స్థానిక 14 వ వార్డు కౌన్సిలర్ షరీఫ్ నడికుడి రైల్వే జంక్షన్ స్టేషన్ మాస్టర్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది.

## స్వర్గీయ వంగవీటి మోహన రంగా 34వ వర్ధంతి



బాపట్ల జిల్లా ప్రజాపాలన డిసెంబర్ 26: బాపట్ల జిల్లా బాపట్ల పట్టణం భీమవారిపాలెం లోని రంగా విగ్రహానికి పూలమాల లతో ఘనమైన నివాళులు అర్పించిన బాపట్ల నియోజకవర్గ మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు మరియు ఎంపీటీసీ సభ్యులు తాంధ్ర సాంబశివరావు. ఈ సందర్భంగా తాంధ్ర సాంబశివరావు మాట్లాడుతూ స్వర్గీయ వంగవీటి మోహన రంగా గారు కాపుల కోసమే కాకుండా సమాజంలోని పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం పాటుపడ్డారు అని తెలియ జేశారు. వంగవీటి మోహన రంగా విగ్రహానికి నివాళులు అర్పించిన అనంతరం జోహార్లు అర్పించారు.

## అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఘనంగా నిర్వహించిన, డా"కారెం శివాజీ జన్మదిన వేడుకలు



అమలాపురం డిసెంబర్ 25 ప్రజాపాలన ప్రతినిధి.:నవ్యాంధ్రప్రదేశ్ మొట్టమొదటి ఎస్సి ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ దళితరత్న కారెం శివాజీ జన్మదిన వేడుకలు సోమవారం అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఘనంగా నిర్వహించారు. పి గన్నవరం నియోజకవర్గం అయినవిల్లి మండలం మాగం గ్రామంలో స్థానిక గ్రామ సర్పంచ్ కాశీ సమక్షంలో అమలాపురం టౌన్ దళిత నేత , మరియు స్టేట్ నాయకులు. కొప్పుల బాబి మరియు కృష్ణ, గోపి. ఆధ్వర్యంలో కారెం శివాజీ జన్మదిన వేడుకలను మాగాం గ్రామం ఆయన స్వగృహం నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా శివాజీ కుమారుడు మరియు అమలాపురంలో అతి కొద్ది కాలంలోనే ప్రసిద్ధి గాంచిన కోనసీమ కేర్ హాస్పటల్ ఎండి డాక్టర్ రవితేజా ప్రత్యేకమైన కేకును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు రాష్ట్రా జిల్లాల నలుమూల నుంచి భారీ ఎత్తున నాయకులు అంబేద్కర్ కోనసీమ జిల్లాకు తరలివచ్చి, ఆయన జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## రంగాకు జనసేన నేతల ఘన నివాళి



నరసాపురం, డిసెంబర్ 26 (ప్రజాపాలన ప్రతినిధి) : బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి శ్రీ వంగవీటి మోహనరంగా 34వ వర్ధంతి సందర్భంగా సోమవారం స్థానిక నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ రాష్ట్ర పిఏసీ సభ్యుడు నియోజకవర్గ ఇంచార్జ్ బొమ్మిడి నాయకర్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు వంగవీటి మోహనరంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వారు పట్టణంలోని పలుచోట్ల మరియు కొప్పర్రు గ్రామంలోని రంగా విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ వంగవీటి మోహనరంగా కేవలం ఒక కులానికి మాత్రమే పరిమితమైన నాయకుడు కాదని ఆయన బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసం కృషిచేసిన బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని అన్నారు. మోహన రంగా పేద ప్రజల తరఫున పోరాటం చేసి ప్రాణాలు అర్పించిన మహనీయుడని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు జక్కం బాబ్జి, కోటిపల్లి వెంకటేశ్వరరావు, ఆకన చంద్రశేఖర్, బందెల రవీంద్ర, డాక్టర్ చినిమిల్లి సత్యనారాయణ రావు, గుబ్బల మార్రాజు, గంటా కృష్ణ, వలవల నాని, తోట అరుణ, బొమ్మడి కృష్ణకుమారి, అంబటి అరుణ, సముద్రాల సత్యవాణి, పులి భుజంగరావు, నిప్పులేటి తారక రామారావు, కోపల్లి శ్రీను, లక్కు బాబి, పోలిశెట్టి సాంబ, రావూరి సురేష్, పిప్పళ్ళ సుప్రజ, వలవల సావిత్రి పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు.

## ఎంపీ మార్గాని భరత్ రామ్ చేతుల మీదుగా మార్గాన్ని ఎస్టేట్ లో రాయల్ ట్రేడ్ ఫెయిర్ ఎగ్జిబిషన్ ప్రారంభం



రాజమహేంద్రవరం: ప్రజాపాలన ప్రతినిధి: స్థానిక రాజమహేంద్రవరం రూరల్ మార్గాని ఎస్టేట్లో ప్రతి సంవత్సరం కూడా సంవత్సరానికి రెండుసార్లు మార్గాని ఎస్టేట్లో రాజమహేంద్రవరం కాకుండా రెండు గోదావరి జిల్లాల ప్రజలు అందరూ కూడా సంక్రాంతి ఎగ్జిబిషన్ అనగానే, రాజమహేంద్రవరానికి ఒక వినోదం ఇచ్చే విధంగా ఇక్కడ ఎగ్జిబిషన్ జరుగుతుంటాయి. 2020 కోవిడ్ కారణంగా ట్రైడ్ ఫెయిర్ ఎగ్జిబిషన్స్ అన్నీ భారీ స్థాయిలో నష్టపోయాయి. ప్రజలకు వినోదం పిల్లలకు ఆటలు వినోదం లేనివారిగా, పిల్లలు చాలామంది సెల్ ఫోన్స్ కు కంప్యూటర్స్ గేమ్స్ అలవాటైపోయి, వారి యొక్క మైండ్ అచీవ్మెంట్ ను, పోగొట్టుకొని సెల్ ఫోన్స్ కు ఎడిట్ అయిపోయి, తద్వారా హాస్పిటల్ పాలయ్యి, కంటి సమస్యలు, అనేక రోగాలకు, ఈ రెండు సంవత్సరాల వైద్య గణాంకాలు ప్రకారం, పెద్దలు పిల్లలు వారి యొక్క మానసికంగా, మరియు భౌతికంగా నష్టపోయారు. ఇదిలా ఉండగా ఈ సంవత్సరం రాజమహేంద్రవరానికి ఒక వినోదాత్మక ఎంటర్టైన్మెంట్, పరంగా ప్రజలందరూ , ఈ ఎగ్జిబిషన్ తిలకించి ఈ యొక్క వినోదం ప్రతి సంవత్సరం ఇక్కడ మార్గాని ఏస్టేట్లో , జరుగుతుంటాయి, మరి వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఇక్కడికి వచ్చి స్టాల్స్ , హ్యాండ్లూమ్, కలంకారి వస్తువులు, మరియు ఫుడ్ ఐటమ్స్, ఎలక్ట్రానిక్స్ , వివిధ రకాల వస్తువులు ఇక్కడ స్టాల్స్ గా ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఈ రాయల్ ట్రేడ్ ఎగ్జిబిషన్.న్యూ ఇయర్ సంక్రాంతి కానుకగా ఇది ఏర్పాటు చేయడం జరిగింది. మంచి లాభాలు రావాలని ఆయన అన్నారు.

## పెన్షన్లను తక్షణమే పునరుద్ధరించాలి



నరసాపురం, డిసెంబర్ 26 (ప్రజాపాలన ప్రతినిధి) : ప్రభుత్వం నిరుపేదలకు ఇచ్చే సామాజిక పెన్షన్లను వైసీపీ నేతలు కుట్రపూరిత ఆలోచనలతో నిలిపివేయడం దుర్మార్గ చర్య అని దీనిపై పేద ప్రజల తరపున తెలుగుదేశం పార్టీ పోరాడుతుందని నరసాపురం నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ పొత్తూరి రామరాజు అన్నారు. నియోజవర్గంలో పేదలకు అందించే సామాజిక పెన్షన్లను అధిక సంఖ్యలో నిలిపివేయడంపై నిరసిన వ్యక్తం చేస్తూ సోమవారం తెదేపా ఇంచార్జ్ పొత్తూరి రామరాజు పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీగా స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయానికి తరలి వెళ్లి సబ్ కలెక్టర్ ఎం సూర్యతేజకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రామరాజు మాట్లాడుతూ 45 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి పెన్షన్ అందజేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం నియోజకవర్గంలో అత్యంత దారుణంగా 900 మంది పేదలకు పెన్షన్లను తొలగించడం దారుణమని విమర్శించారు. తాము ఇదేంకర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళితే వృద్ధులు, వికలాంగులు, కార్మికులు, వితంతువులు తమకు ఇచ్చే పెన్షన్లను అన్యాయంగా తొలగించారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలిపారు. 900 మందికి పైగా పెన్షన్లను తొలగించడం దుర్మార్గ చర్యని ప్రభుత్వం తక్షణమే తొలగించిన పెన్షన్లను తిరిగి పునరుద్దించాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పేద ప్రజల తరఫున తమ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు జక్కం శ్రీమన్నారాయణ, కొల్లు పెద్దిరాజు, కౌన్సిలర్ పాలూరి బాబ్జి, వాతాడి ఉమామహేశ్వరరావు, గుబ్బల నాగరాజు, జోగి పండు, బర్రె మురళి, కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, సంకు భాస్కర నాయుడు, తాడివాడ రమేష్ బాబు, మల్లాడి మూర్తి, కోరాడ పాపారావు, భూపతి బాబ్జి, మహిళా నేతలు తిరుమాని శశిదేవి, పెమ్మాడి శ్రీదేవి, గుడాల సునీత, బస్వాని నాగమణి భారీ సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాండ్రంగి సహకార సంఘం పరిధిలో ధాన్యం కొనుగోలు ప్రారంభం



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి డిసెంబర్ 23:ప్రభాతవార్త పద్మనాభం పాండ్రంగి సహకార సంఘం పరిధిలో ధాన్యం కొనుగోలు కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాండ్రంగి పిఎసిఎస్ చైర్మన్ అప్పారావు పాల్గొన్నారు ముందుగా పూజ చేసి రైతులు ధాన్యం నూర్చిన చోటే కొనుగోలు కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మన పరిధిలో ఉన్న ప్రతి రైతు దగ్గర ధాన్యం పూర్తిగా కొనుగోలు చేస్తామని కొనుగోలు చేసిన రైతులు ఖాతాలకు ఈ క్రాఫ్ పూర్తయిన వారికి నేరుగా ఖాతాలోనే 21 రోజుల్లో డబ్బులు జమ అయ్యేలా చూస్తామన్నారు రూట్ ఆఫీసర్ సూచనల మేరకు ఏ మిల్లర్లో వద్దకు పంపమంటే ఆ మిల్లర్ల వద్దకు పంపుతామని ప్రభుత్వమే గోన సంచులు ప్రయాణము ఖర్చులు భరిస్తుందని అన్నారు రైతులు నేరుగా మిల్లర్ల వద్దకే పట్టుకెళ్ళినట్లయితే రవాణా ఖర్చులు ప్రభుత్వం ఇస్తుందన్నారు ప్రస్తుతానికి 11 21 రకం ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నామని మొదటి రకం క్వింటా ధాన్యాన్ని 2060 రూపాయలకు సాధారణ రకం క్వింటా ధాన్యాన్ని 2040 రూపాయలకు కొనుగోలు చేస్తున్నామని అన్నారు ఆర్ బి కే సిబ్బంది రైతులకు పూర్తిస్థాయి సహకారాలు అందిస్తూ ధాన్యాన్ని నాణ్యత మరియు త్యామశాతాన్ని కొలుస్తూ ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేస్తున్నామని అన్నారు ప్రతి రైతు తమ యొక్క ధాన్యాన్ని సహకార సంఘం ద్వారానే అమ్మకం చేయాలని ఈ యొక్క అవకాశాన్ని ప్రతి రైతు వినియోగించుకోవాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు ఈ యొక్క కార్యక్రమానికి నాయకులు పల్లి మహేష్ పిన్నింటి రమణ జడ్పీ స్కూల్ చైర్మన్ అప్పుడు ఎక్స్ ఎంపీటీసీ బొబ్బిలి సంతోష్ సహకార సంఘం సీఈవో తాటిపూడి సన్యాసిరావు సొసైటీ క్లర్క్ నముడురి శ్రీరామ్ మూర్తి గ్రామ రైతులు పాల్గొన్నారు.

# పెన్నేరు శ్రీకాంత్ మీడియా సమావేశం




విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి : పెన్నేరు శ్రీకాంత్ కాపు సంక్షేమ సేవ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆధ్వర్యంలో మొగల్రాజపురం సిద్దార్థ కళాశాల పక్కన ఉన్న శ్రావణి టవర్స్ నందు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ మీడియా సమావేశంలో పెన్నేరు శ్రీకాంత్ మాట్లాడుతూ మా సంఘం గౌరవ అధ్యక్షులు హరిరామ జోగయ్య ఆదేశాలనుసారం రంగా వర్ధంతి కార్యక్రమాలను రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించామని రంగా 34వ వర్ధంతి సందర్భంగా కాపులకు 5 పర్సెంట్ రిజర్వేషన్ అమలు చేసినందుకు కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్రాన్ని ఆదర్శంగా తీసుకునీ కాపులకు 5శాతం రిజర్వేషన్ అమలు చేయాలని మేము రాష్ట్రంలో 26శాతం ఉన్నామని మా బలగాన్ని దృష్టిలో పెట్టుకుని వైసీపీ ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకోవాలని కాపు కార్పొరేషన్ కి ఇప్పటి వరకు ఎన్ని నిధులు కేటాయించారో ఎంతమందికి లబ్ధి చేకూర్చారు శ్వేతపత్రం విడుదల చేయాలని పేదల పక్షాన నిలబడి నిరాహార దీక్ష చేస్తున్న రంగా గారిని హత్య చేసింది అప్పుడే టిడిపి ప్రభుత్వమేనని రంగా గారిని చంపిన టిడిపి పార్టీ వారు రంగా గారి వర్ధంతి కార్యక్రమాలను చేయటానికి అర్హత లేదనీ గుడివాడలో రావి వెంకటేశ్వరరావు రంగా గారి వర్ధంతి చేయడం సరైన చర్య కాదని రంగా గారికి నిజమైన వర్ధంతి కార్యక్రమాన్ని రంగా గారి అభిమానులు ఆయన కుమారుడు రాధా చేయటమే నిజమైన నివాలని చోటుపల్లి కృష్ణ రాధా రంగా మిత్రమండలి సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో రాధా వర్ధంతి కార్యక్రమంతో పాటుగా పలు సేవా కార్యక్రమాలు ఘనంగా జరిపామని తెలిపారు.

## సాహిత్యంలో చాంపియన్ షిప్ సెయింట్ థెరిసాస్ హైస్కూల్



విస్సన్నపేట ప్రజా పాలన ప్రతినిధి :తెలంగాణ తమిళనాడు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల మధ్య జరిగిన పోటీలలో సెయింట్ థెరీసా విద్యార్థులు సాహిత్యంలో ఛాంపియన్షిప్ పొందారని ప్రిన్సిపాల్ జూలీ సోమవారం తెలిపారు. ఆంధ్రప్రదేశ్ తెలంగాణ తమిళనాడు రాష్ట్రాల మధ్య 13వసి ఎస్. ఏ లిటరరీ,%ఽ% కల్చరల్ ఫియస్టా నల్గొండ జిల్లాలో 17,18 తేదీలలో నిర్వహించినట్లు ఆమె తెలిపారు. ఈ పోటీలలో 1500 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఎస్సే రైటింగ్ 3 లాంగ్వేజెస్ క్విజ్ రంగోలి తదితర పోటీలలో సెయింట్ థెరీసా హై స్కూల్ నుండి 27 మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొని, ఆరు రకాల పోటీలలో ప్రథమ స్థానంలో నిలిచినట్లు ఆమె తెలిపారు. ఈ పోటీలలో మూడు రాష్ట్రాలకు చెందిన 22 ఉన్నత పాఠశాల నుండి పాల్గొన్న విద్యార్థుల మధ్య కాంపిటేషన్ నిర్వహించారని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా గెలుపొందిన విద్యార్థులను ఎంపిడివో ఎస్.వెంకట రమణ అభినందించారు.

# ధర్మ ప్రచారం



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి డిసెంబర్ 26: త్రైత సిద్ధాంత ఆదికర్త శ్రీ శ్రీ శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారి దివ్య ఆశీస్సులతో పద్మనాభం యందు త్రైత సిద్ధాంత ఆధ్యాత్మిక గ్రంథముల ఇందూ ధర్మ ప్రచారము నిర్వహించడం జరిగినది. నేటి కాలంలో మానవుడు పొద్దున లేచింది మొదలు రాత్రి పడుకునే వరకు ఎన్నో ఆలోచనలు, ఏవో ప్రయాసలు,ఎన్నో సుఖ దుఖాలలో మునిగి సంపాదనే ధ్యేయంగా బ్రతికి చివరికి ఎది ఉన్నా తృప్తి లేకుండా చస్తున్నాడు తప్ప తనను సృష్టించిన దేవుడిని తెలుసుకోడానికి కూడా సమయం లేదంటున్నాడు..దేవుడిని పూజించడం మాత్రమే కాకుండా అయన అందించిన గీత జ్ఞానం ద్వారా కర్మ విధానం తెలుసుకొని యోగం ఆచరించి మోక్షం పొంది ఈ జనన మరణ చక్రం నుండి బయట పడాలని భగవంతుడి మాటగా తెలియజేశారు..త్రైత సిద్ధాంత భగవద్గీత మరియు అనుబంధ గ్రంధాలు చదివి స్వామివారి ప్రసంగాలు విని ఆత్మజ్ఞానాన్ని తెలుసుకొని ప్రజలందరూ జ్ఞానులు గా మారాలనే ఉద్దేశంతో లిత్రైత సిద్దాంతం ఇందూ జ్ఞాన వేదిక– ప్రబోధ సేవా సమితి విజయరాంపురం కమిటి అద్యక్షుడు, సభ్యులు కే.త్రినాథ రావు గారు, బి. పైడన్న, కే. లక్ష్మీ, కే. బంగారు తల్లి, కే. మధు, లీలలి తదితరులు పద్మనాభం మండలం లోని కృష్ణాపురం లో ఇందూ (హిందూ) ధర్మ ప్రచారమును నిర్వహించడం జరిగినది.

## ఇండియన్ కరెన్సీ పై అంబేద్కర్ చిత్రపటాన్ని ముద్రించేందుకు మద్దతు తెలిపిన రాజ్యసభ సభ్యులు కృష్ణయ్యకు కృతజ్ఞతలు



వల్నాడు జిల్లా. నరసరావుపేట. డిసెంబర్ 26. ( ప్రజా పాలన ప్రతినిధి ): ఇండియన్ కరెన్సీ పై అంబేద్కర్ చిత్రపటాన్ని ముద్రించేందుకు మద్దతు తెలిపిన రాజ్యసభ సభ్యులు బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్యకు ఆంధ్ర ఎంఆర్పిఎస్ అధ్యక్షులు కాల్వ రవి అభివృద్ధి కృతజ్ఞతలు తెలిపారు అంబేద్కర్ బొమ్మనీ ఇండియన్ కరెన్సీ మీద ముద్రించాలని గత పది సంవత్సరాల నుంచి ఆంధ్ర ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మరియు అంబేద్కర్ ఆశయ సాధన కమిటీ చైర్మన్ కాల్వ రవి చేస్తున్న పోరాటం నేడు ఉగ్రరూపం ధల్చూతుంది. ఈ పోరాటానికి బీసీ సంఘం నాయకులు ఆర్ కృష్ణయ్య కాల్వ రవి చేస్తున్న పోరాటానికి మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కాల్వ రవి మాట్లాడుతూ ఆర్ కృష్ణయ్య కి మా ఆంధ్ర ఎమ్మార్పీఎస్ తరుపున మరియు అంబేద్కర్ ఆశయ సాధన కమిటీ తరుపున మా ధన్యవాదాలు, అలాగే పార్లమెంట్ సభ్యురాలు చింత అనురాధ పార్లమెంట్ లో ఈ అంశం పై ప్రస్తావించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఢిల్లీ ఎంపీ మనీష్ తివారీ కి ధన్యవాదాలు. అదేవిధంగా ప్రతి ఒక్క ఎంపీ కూడ మా పోరాటానికి మద్దతు తెలియజేయాలని కోరారు. అంబేద్కర్ చిత్రపటం కరెన్సీ పై ముద్రించాలని ఎన్నో ఏళ్లుగా చేస్తున్న ఉద్యమం ఇప్పటికీ అన్ని వర్గాల్లో ఆలోచన కలగజేసింది అని అన్నారు. ఆంధ్ర ఎంఆర్పిఎస్ చేస్తున్న ఈ ఉద్యమానికి అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని పార్లమెంటులో ఉన్న అన్ని పార్టీ ఎంపీలు ఈ విషయమై పార్లమెంట్లో ప్రవేశపెట్టాలని అన్నారు. అంబేద్కర్ ఒక మజానికి ఒక కులానికి చెందిన వాడు కాదని ప్రపంచంలో ఉన్న వ్యక్తులలో అంబేద్కర్ ఒక గొప్ప వ్యక్తిని అన్నారు అలాంటి మహానుభావుడిని ఇండియన్ కరెన్సీ పై అంబేద్కర్ చిత్రపటాన్ని ముద్రిస్తే ప్రపంచవ్యాప్తంగా అంబేద్కర్ అభిమానులు సంతోషిస్తారని అన్నారు.

## నెట్టెం రఘురాం స్వగృహంలో ఘనంగా క్రిస్టమస్ వేడుకలు



జగ్గయ్యపేట డిసెంబర్ 26 ప్రజా పాలన ప్రతినిధి క్రిస్మ స్ పర్వదినాన్ని పురస్కరించుకొని మాజీ మంత్రివ ర్యులు నెట్టెం రఘురాం స్వగృహంలో క్రిస్మస్ వేడుక లు ఘనంగా నిర్వహించారు ఈ వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతి నిధి బొల్లా రామకృష్ణ ఇనుపనుర్తి రాజు అన్నెపాగ దుర్గ వెంకటరత్నం వెంకన్న నట్టుకుల రవి మరియు తదితరులు పాల్గొన్నారు

## లక్ష్మణరావుకు పదివేల రూపాయల ఆర్థిక సహాయం చేసిన బొల్లా రామకృష్ణ



వత్సవాయి డిసెంబర్ 26 ప్రజా పాలన ప్రతినిధి:మం డలపరిధిలో తాళ్ళురు గ్రామంలో వత్సవాయి లక్ష్మణ రావు ప్రమాదవశాత్తు బైక్ పై నుంచి కింద పడి కుడి చేయి ఫ్రాక్చర్ అయింది చికిత్స అనంతరం ఇంటికి డి స్చార్జ్ అయినను రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి బొల్లా రామకృష్ణ వారి గృహానికి వెళ్లి పరామ ర్శించి రూపాయలు 10,000 ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ షేక్ సొంద్ మి యా రాంబాబు షేక్ జానీబోల్లా వెంకటసాయి తదిత రులు పాల్గొన్నారు .

## వైఎస్సార్సీపీ పార్టీ ఆధ్వర్యంలో వంగవీటి మోహన రంగా 34వ వర్ధంతి వేడుకలు



మచిలీపట్నం టౌన్ : డిసెంబర్ 26 : ప్రజాపాలన :సోమవారం మచిలీపట్నం వైఎస్సార్సీపీ పార్టీ ఆధ్వర్యంలో వంగవీటి మోహన రంగా 34 వ వర్ధంతి సందర్భంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ విధముగా బైక్ ర్యాలీ ద్వారా మచిలీపట్నం లో ఉన్న అన్ని రంగా గారి విగ్రహాలను పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) , నగర మేయర్ . మోకా వెంకటేశ్వరమ్మ , డిప్యూటీ మేయర్ శ్రీ. లంకా సూరిబాబు, నగర్ వైఎస్ఆర్సీపీ అధ్యక్షులు శ్రీ. షేక్ సిలార్ దాదా, వివిధ డివిజన్ పరిధిలోని కార్పొరేటర్ లు, ఇంఛార్జి , కో – ఆప్షన్ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు అందరు పాల్గొని వంగవీటి మోహన రంగా కి ఘనమైన నివాళి అర్పించారు.

## తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో వంగవీటి మోహన రంగా 34వ వర్ధంతి వేడుకలు



మచిలీపట్నం టౌన్ : డిసెంబర్ 26 : ప్రజాపాలన సోమవారం వంగవీటి మోహన రంగా 34వ వర్ధంతి సందర్భంగా మచిలీపట్నం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక నిజంపేటలో ఉన్న వంగవీటి మోహన రంగా విగ్రహానికి పూలమాలవేసి తదుపరి రేవతి సెంటర్లో ఉన్న మోహన రంగా విగ్రహానికి పూలమాలలో వేసి,తరువాత వలంద పాలెం లో ఉన్న రాధా రంగా మిత్రమండలి రంగా విగ్రహం వద్ద పూలమాలవేసి ఘనమైన నివాళులర్పించిన మాజీ మంత్రివర్యులు పోలీట్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర, తెదేపా రాష్ట్ర కార్యదర్శి కొనకల్ల బుల్లయ్య మరియు తెలుగుదేశం పార్టీ అధ్యక్ష కార్యదర్శులు నాయకులు, రాధా రంగా మిత్రమండలి బృంద సభ్యులు, మోహన్ రంగా గారి అభిమానులు మరియు తెదేపా కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేపర్ మిల్లు వద్ద ఉద్రిక్తత.. విద్యార్థినుల బైఠాయింపు




రాజమహేంద్రవరం, ప్రజాపాలన ప్రతినిధి: గోదావరి కాలుష్యాన్ని నిర్మూలించాలంటూ గోదావరి పరిరక్షణ సమితి అధ్యక్షుడు టీ.కే. విశ్వేశ్వర రెడ్డి చేస్తున్న దీక్ష ఉద్రిక్తతలకు దారి తీసింది. స్వేచ్ఛమైన గోదావరి నీళ్ళు కావాలంటూ పుష్కరాల రేవులో గత 41 రోజులుగా చేస్తున్న దీక్షను సోమవారం స్థానిక పేపర్ మిల్లు గేటు ఎదుటకు మార్పు చేసి మౌన నిరాహార దీక్ష గా కొనసాగించారు. ఇందులో భాగంగా పలు కళాశాలల విద్యార్థినులు తమకు తాముగా పేపర్ మిల్లు వద్దకు చేరుకుని కొంత సేపు రాస్తారోకో నిర్వహించారు. పేపరు మిల్లు నుంచి వెలువడుతున్న రసాయన వ్యర్థాల వల్ల గోదావరి కలుషితమవుతోందని ,ఈ సమస్యపై గత 42 రోజులుగా ప్రజల తీరపున టి.కె. విశ్వేశ్వరె రెడ్డి దీక్ష చేనస్తుంటే సమస్యపై సానుకూలంగా స్పందించకపోవడం విచారకరమని నినాదాలు చేశారు. ఈ సందర్భంలో పెద్ద ఎత్తున పోలీసులు అక్కడకు చేరుకుని విద్యార్థినుల బైఠాయింపు పై విరుచుకుపడ్డారు. పేపర్ మిల్లు కాలుష్యం నుంచి గోదావరిని పరిరక్షించాలన్న నినాదాలతో ఆ ప్రాంతం దద్దరిల్లిపోయింది. ఈ సందర్భంగా సి.ఐ మధు బాబు జోక్యం చేసుకుని మాట్లాడుతూ " మీరంతా ఇక్కడ నుంచి తక్షణం వెళ్లిపోవాలని తీవ్ర స్వరంతో హెచ్చరించారు. అయితేమంచి నీటి సమస్యపై పేపర్ మిల్లు యాజమాన్యం స్పందించే వరకూ తాము కదలబోమని వారు బదులు పలికారు. మళ్ళీ సి.ఐ జోక్యం చేసుకుని మాట్లాడుతూ 500 మీటర్ల పరిధిలో ఎలాంటి ధర్నాలు నిర్వహించరాదని, తమకు హైకోర్టు నుంచి ఇంజెంక్షన్ ఆర్డర్ వచ్చిందని కనుక మీరు ధర్నా నిర్వహించడానికి వీలులేదని, వెళ్లి పోవాలని హెచ్చరించారు. ఇదేసందర్భంలో ధర్నాకు నాయకత్వం వహించిన ఆందోళన కారులు బర్రే కొండబాబు,కొంచాడ ఈశ్వర్ ను పోలీసులు అరెస్టు చేసి, త్రీ టౌన్ కు తరలించారు. ఈ క్రమంలో విద్యార్థినులు వారి అరెస్టు ను నిరసిస్తూ పోలీసు జులుం నశించాలంటూ నినాదాలు చేశారు. విద్యార్థినులు ఆందోళన కొనసాగిస్తూ" మాకు న్యాయం కావాలి" అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ నేపథ్యంలో అక్కడ దాదాపు 2 గంటల పాటు ఆందోళన కారులకు పోలీసులకు మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. ఇదే సందర్భంలో మరో దీక్షా దారుడు సుబ్బారాజు మాట్లాడుతూ పోలీసులు ఆడపిల్లల్ని బెదిరించి, తల్లిదండ్రుల పేర్లు అడగడం మంచి విధానం కాదని ఆక్షేపించారు. పేపరు మిల్లును మూసి వేయాలన్నది తమ అభిమతం కాదని, ఏడు లక్షల మందికి మంచి నీళ్ళు ఇవ్వాలన్నదే తమ ఉద్యమ లక్ష్యమని స్పష్టం చేశారు. దాదాపు రెండు గంటల పాటు నెలకొన్న ఉద్రిక్తత తర్వాత నెమ్మదిగా సద్దుమణిగింది. ఈ సందర్భంగా రాజమహేంద్రి కళాశాల ప్రిన్సిపాల్ సత్య సౌందర్య మాట్లాడుతూ ఉద్యమంలో ఉన్న ఆడపిల్లలపై పోలీసుల బల ప్రదర్శన చేయడం, బెదిరింపు ధోరణికి పాల్పడ్డం అన్యాయమని తెలిపారు. టీ.కే విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ ఎవరు ఎన్ని విధాలుగా ఉద్యమాన్ని అణిచి వేసినా దీక్ష ఆపేది లేదన్నారు.

## ప్రేమ త్యాగం ఇతరులకు సహాయం చేయడమే క్రిస్టమస్ పండుగ



పల్నాడు జిల్లా నరసరావుపేట డిసెంబర్ 26 (ప్రజా పాలన ప్రతినిధి.): ప్రేమ త్యాగం ఇతరులకు సహాయం చేయడమే క్రిస్టమస్ పండుగని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నల్లపాటి రామచంద్ర ప్రసాద్ రాము అన్నారు .శనివారం రాత్రి సెమీ క్రిస్మస్ వేడుకలను గుంటూరు రోడ్ లోని జీవనజ్యోతి కోల్డ్ స్టోరేజ్ ఆవరణములో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ నల్లపాటి శివరామచంద్రశేఖర రావు, నల్లపాటి రామచంద్ర ప్రసాద్, నల్లపాటి వంశీ చౌదరి యూఎస్ఏ, తదితరులు పాల్గొన్నారు.





ఈ సందర్భంగా రామచంద్ర ప్రసాద్ మాట్లాడుతూ క్రీస్తు దీవెనలు మనందరిపై ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. భారత దేశంలో అందరం సమానమేనని, ఈ దేశంలో అన్ని కులాలు మతాలు ఉన్నాయని అందరం ఎక్కువ తక్కువ లేకుండా సమానంగా ఉన్నామని అన్నారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నాను తెలిపారు. పాస్టర్స్ దీవెనలు కావాలని కోరుకుంటున్నామని తెలిపారు. డిసెంబర్ 25వ తారీకు మా తల్లిగారైన మాజీ కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ నల్లపాటి రామచంద్ర శేఖర్ రావు పుట్టినరోజు సందర్భంగా ఈరోజు పాస్టర్లతో సమావేశం నిర్వహించి వారి దీవెనలు తీసుకున్నామని తెలిపారు .అందరికీ బట్టల పంపిణీ చేసి భోజనాలు ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జోషి ప్రకాష్, ట్రెజరర్ జీ రత్న శేఖర్ మాట్లాడుతూ నల్లపాటి రామచంద్ర ప్రసాద్ సెమీ క్రిస్టమస్ నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు . వారి కుటుంబ పై దేవుడు దీవెనలు ఉంటాయని అన్నారు. రాము తండ్రి నల్లపాటి శివరామ చంద్రశేఖర రావు 79 సంవత్సరాలు పూర్తి చేసుకున 80 సంవత్సరం వచ్చిందని వారికి జన్మదిన శుభాకాంక్షలు అని తెలిపారు. దేవుడు వారికి మంచి ఆరోగ్యం ఇవ్వాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఈరోజు పాస్టర్లందరూ వచ్చి ఈ సమావేశం నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు .ఈ కార్యక్రమంలో ఫెలోషిప్ యూనియన్ నాయకులు పాస్టర్లు, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.



## ఈ నెల 30న జిల్లాలో గ్రామదర్శిని



మచిలీపట్నం కలెక్టరేట్ : డిసెంబర్ 26 : ప్రజాపాలన :సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు సాధనలో భాగంగా అనీమియా నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా వైద్యాధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లో కలెక్టర్, జాయింట్ కలెక్టర్ డా. అపరాజిత సింగ్ స్పందన నిర్వహించి, ప్రజల నుండిఅర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 27వ తేదీన మంగళవారం జిల్లాలో వివిధ పథకాలకింద కొత్తగా మంజూరైన లబ్దిదారులకు 70 కోట్ల రూపాయలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు సాధనలో ముఖ్యమైన 8 అభివృద్ధి సూచికల్లో నిర్దేశించిన లక్ష్యాలు సాధించుటకు వివిధ శాఖల అధికారులు కృషి చేయాలన్నారు. ఇందులో భాగంగా అనీమియా నివారణా చర్యలుముమ్మరంగా చేపట్టాలన్నారు. ఇందుకోసం గర్భవతులు, బాలింతలు, కిశోర బాలికల్లో అనీమియా బాధితులను గుర్తించివారిలో హిమోగ్లోబిన్ శాతం పెంచే విధంగా ఫోలిక్ యాసిడ్ మాత్రలు, ఐరన్ సిరప్ వంటి వాటిని అందించి, ప్రతి నెలవారిలో హెచ్బీ శాతం మెరుగుదల నమోదు చేస్తూ అనీమియా ట్రాకింగ్ నివేదిక సమర్పించాలన్నారు. ఈనెల 30వ తేదీ శుక్రవారం నాడు జిల్లాలో గ్రామదర్శిని నిర్వహిస్తున్నట్లు, అధికారులు సిద్ధం కావాలన్నారు. జిల్లాలో గత రెండు విడతల్లో జరిగిన గ్రామదర్శినిలో మొత్తం 3,183 గుర్తించిన సమస్యలలో ఇప్పటి వరకు 566పరిష్కరించినట్లు, వివిధ శాఖల అధికారుల వద్ద 1415, మండల ప్రత్యేక అధికారుల వద్ద 1185 పెండింగ్ ఉన్నాయని, పెండింగ్ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఈనెల 29, 30 తేదీలలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పర్యటనకు వివిధ శాఖల అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. ఈనెల 29వ తేదీన సా. 6.45 గం.లకు గన్నవరం విమానాశ్రయం చేరుకొని విజయవాడవెళతారని, 30వ తేది మ. 12.15గం.లకు గన్నవరం నుండి హైదరాబాదు వెళతారన్నారు. నవంబర్ 21 నుండి డిసెంబర్ 20 వరకు వీరు ఉత్తమ సేవలకుఎంపికైయ్యారని, ప్రతి నెల ఈ విధంగా 5 మంది వైద్యాధికారులను గుర్తిం చనున్నట్లు డిఎంఅండ్ హెచ్ ఓడా. జి. గీతాబాయి తెలిపారు.

## అంబేద్కర్ కోనసీమ. కేర్ హాస్పటల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన, డా"కారెం జన్మదిన వేడుకలు



అమలాపురం డిసెంబర్ 25 ప్రజాపాలన ప్రతినిధి.:నవ్యాంధ్రప్రదేశ్ మొట్టమొదటి ఎస్సి ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ దళితరత్న కారెం శివాజీ జన్మదిన వేడుకలు ఆదివారం అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఘనంగా నిర్వహించారు. పి గన్నవరం నియోజకవర్గం అయినవిల్లి మండలం మాగం గ్రామంలో స్థానిక గ్రామ సర్పంచ్ కాశీ సమక్షంలో అమలాపురం కోనసీమ కేర్ హాస్పటల్ డైరెక్టర్ డాక్టర్ రవితేజా ఆధ్వర్యంలో కారెం శివాజీ జన్మదిన వేడుకలను మాగాం గ్రామం ఆయన స్వగృహం నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా శివాజీ కుమారుడు మరియు అమలాపురంలో అతి కొద్ది కాలంలోనే ప్రసిద్ధి గాంచిన కోనసీమ కేర్ హాస్పటల్ ఎండి డాక్టర్ రవితేజా ప్రత్యేకమైన కేకును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు రాష్ట్రా జిల్లాల నలుమూల నుంచి భారీ ఎత్తున నాయకులు అంబేద్కర్ కోనసీమ జిల్లాకు తరలివచ్చి, ఆయన జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## పొలాలకు విద్యుత్ మీటర్లు బిగించి.... రైతుల మెడకు ఉరితాడు బిగిస్తున్న సీఎం

**నరసరావుపేట తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ చదరవాడ అరవింద్ బాబు.**




పల్నాడు జిల్లా. నరసరావుపేట .డిసెంబర్ 26 (ప్రజాపాలన ప్రతినిధి): ఆంధ్ర ప్రదేశ్ లో పొలాలకు విద్యుత్ మీటర్ల బిగించి రైతుల మెడకు ఉరితాడు బిగిస్తున్న సీఎం అని నరసరావుపేట తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి డాక్టర్ చదవడానికి తీవ్రంగా విమర్శించారు. పల్నాడు జిల్లా తెలుగు రైతు ఆధ్వర్యంలో సోమవారం నరసరావుపేట నియోజకవర్గం స్థానిక గుంటూరు రోడ్డు తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి పాదయాత్రగా బయలుదేరి రాజా గారి కోట బ్యాక్ సైడ్ ఉన్న విద్యుత్ కార్యాలయంలో ఇన్చార్జ్ అధికారికి వినతి పత్రం అందజేశారు. అనంతరం పల్నాడు జిల్లా స్పందన కార్యాలయంలో జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ కు వినతి పత్రం అందజేశారు. దీనిపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు, పల్నాడు జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు మద్దూరి విరారెడ్డి, రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి గొట్టిపాటి జనార్ధన్ బాబు, కార్యదర్సులు కోమటినేని శ్రీనివాసరావు, గుర్రం నాగ పూర్ణ చంద్రరావు, ముంద్రు సుబ్బారావు, కడియం కోటి సుబ్బారావు, తెలుగు రైతు నాయకులు రావిపాటి నాణయ్య, మక్కెన ఆంజనేయులు, భాష్యం ఆంజనేయులు, బచ్చు అంజిరెడ్డి, అంబటి సొం బాబు, లింగ రామయ్య, యర్ర వెంకటనారాయణ, దగ్గుపాటి లింగయ్య, ముత్తినేని నాగేశ్వరరావు, కృష్ణ ప్రసాద్, యడ్లపల్లి ఆదినారాయణ, అచ్చుల బాలనాగయ్య, వెంకట్రావు తదితర నాయకులు పాల్గొన్నారు.

## 30 లోపు ఈ కేవైసీ నమోదు చేసుకోండి: ఏడిఏ తిరుమల దేవి



పొన్నూరు డిసెంబర్ 26(ప్రజా పాలన ప్రతినిధి) :ఈనెల 30వ తేదీ లోపు పొన్నూరు మండలంలోని రైతులు ఈ కేవైసీ నమోదు చేసుకోవాలని పొన్నూరు వ్యవసాయ సంచాలకులు సిహెచ్ తిరుమల దేవి అన్నారు. 13వ విడత పీఎం కిసాన్ పథకం కింద రైతులకు 2వేల రూపాయల నగదు అందించే కార్యక్రమంలో భాగంగా రైతులు ఈ కేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని కోరారు. పొన్నూరు మండలంలో 8వేల6వందల మంది రైతులకు 5వేల3వందల మంది చేయించుకున్నారని పెండింగ్ లో ఇంకా 3 వేల 3వందల మంది ఉన్నారన్నారు. పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ అనుసంధానం లేకపోవడం, తప్పులు దొర్లటం, ఎన్పీ సీఐ పెండింగ్, ఫోన్ నెంబర్లు తప్పులు తదితర వాటిని వెంటనే రైతు భరోసా కేంద్రాలలో సరిచూసుకోవాలని తెలిపారు.

## స్పందనకు నాలుగు అర్జీలు



పొన్నూరు డిసెంబర్26( ప్రజా పాలన ప్రతినిధి) :పొన్నూరు మండల తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో నాలుగు అర్జీలు అందినట్లు తాసిల్దార్ శ్రీకాంత్ కేదార్నాథ్ తెలిపారు. పట్టాదార్ పాస్ పుస్తకం , స్మశాన వాటిక నిర్మాణం, స్పీడ్ బ్రేకర్లు తొలగింపు, వైయస్సార్ పెన్షన్ కానుక సమస్యలపై అర్జీలు అందినట్లు తాసిల్దార్ తెలిపారు. అర్జీలు పరిశీలించి త్వరలో పరిష్కరిస్తామని అన్నారు. కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బ్రేకప్ అంటూ దుష్ప్రచారం చేసిందెవరు?



గత కొంతకాలంగా బాపు బొమ్మ స్నేహ కాపురంలో కలతల గురించి మీడియాలో నిరంతరం కథనాలు వెలువడుతున్న సంగతి తెలిసిందే. యువకథానాయకుడు అందగాడు అయిన ప్రసన్నను పెళ్లాడిన స్నేహ తన భర్త నుంచి దూరంగా ఉంటోందని ఈ జంట విడిపోయారని కూడా కథనాలు వెలువడ్డాయి.అయితే అదంతా తప్పుడు ప్రచారం అని నిరూపిస్తూ తాజాగా స్నేహ– ప్రసన్న జంట లేటెస్ట్ ఫోటోషూట్ తో క్లారిటీనిచ్చే ప్రయత్నం చేశారు. ఈ ఫోటోషూట్ లో 'మేడ్ ఫర్ ఈచ్ అదర్' అనే పదానికి మీనింగ్ ఈ జంట అని నిరూపించింది.ప్రసన్న బ్లాక్ బ్లేజర్ లో ఎంతో స్మార్ట్ గా కనిపిస్తుంటే.. స్నేహ పింక్ ఫ్రాక్ లో ఎంతో బ్యూటిఫుల్ గా కనిపిస్తోంది.ఈ ఫోటో షూట్ ని రియల్ యాక్ట్రెస్ స్నేహ ఇన్ స్టా గ్రామ్ లో అధికారికంగా పోస్ట్ చేయడంతో ఈ జంట మధ్య కలతలు అంటూ ప్రచారం చేసిన వారికి చెక్ పెట్టినట్టయింది.నువ్వు పర్ఫెక్ట్.. అది నేను చూశాను. ఐ లవ్ యు ఎప్పటికీ.. ఆ తర్వాత నువ్వు పర్ఫెక్ట్ గా లేవు. అయినా నేను నిన్ను అంతకుమించి ప్రేమిస్తున్నాను! అంటూ క్రిప్టిక్ గా తన వ్యాఖ్యను జోడించింది స్నేహ.కపుల్ షూట్.. జేమ్స్ బాండ్ .. లవ్ యువర్ సెల్ఫ్.. బీ యు అంటూ హ్యాష్ ట్యాగులను జోడించింది స్నేహ. ప్రస్తుతం స్నేహ నర్మగర్భ వ్యాఖ్యలు అభిమానుల్లో చర్చనీయాంశమయ్యాయి. అయితే ఆలు మగల నడుమ ప్రేమాప్యాయతలు చెక్కు చెదరలేదని తాజా ఫోటోషూట్ చెబుతోంది.

## మాస్ రాజా మళ్లీ ట్రాక్ లోకి వచ్చేస్తున్నాడా?




మాస్ మహారాజా రవితేజ యాక్షన్ ఎంటర్ టైనర్ 'ధమాకా'తో రీసెంట్ గా ప్రేక్షకుల ముందుకొచ్చాడు. 'పెళ్లి సందడి' మూవీతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చిన కన్నడ సోయగం శ్రీలీల ఈ మూవీలో హీరోయిన్ గా నటించింది అనడం కంటే తనదైన మార్కు డ్యాన్స్ పెర్ఫార్మెన్స్ తో ఇరగదీసింది అని చెప్పడం కరెక్టేమో. త్రినాధరావు నక్కిన డైరెక్ట్ చేసిన ఈ మూవీని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టి.జి. విశ్వప్రసాద్ నిర్మించారు.వరుస ఫ్లాపుల తరువాత 'క్రాక్' మూవీతో బ్లాక్ బస్టర్ హిట్ ని తన ఖాతాలో వేసుకుని సక్సెస్ ట్రాక్ లోకి వచ్చేసిన మాస్ మహారాజా ఆ తరువాత బ్యాక్ టు బ్యాక్ ధమాకా రామారావు ఆన్ డ్యూటీ వంటి సినిమాలతో ఫ్లాప్ డిజాస్టర్లని సొంతం చేసుకున్నాడు. వరుస ఫ్లాపుల తరువాత రవితేజ నుంచి యాక్షన్ కామెడీగా రూపొందిన 'ధమాకా' వస్తుండటంతో అభిమానులు ఈ మూవీపై భారీ అంచనాలు పెట్టుకున్నారు. శుక్రవారం ప్రేక్షకుల ముందుకొచ్చింది.ఫస్ట్ డే ఫస్ట్ షో నుంచే డివైడ్ టాక్ ని సొంతం చేసుకున్న ఈ మూవీ టాక్ తో సంబంధం లేకుండా ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు ఓవర్సీస్ లోనూ మాస్ యుఫోరియాని సృష్టిస్తూ బాక్సాఫీస్ వద్ద ఊహించని విధంగా వసూళ్ల వర్షం కురిపిస్తూ మాస్ రాజా సత్తా ఏంటో నిరూపిస్తోంది.రవితేజ డ్యుయెల్ రోల్ లో నటించిన ఈ మూవీ టాక్ కు సంబంధం లేకుండా ఫస్ట్ డే షాకింగ్ ఓపెనింగ్స్ ని రాబట్టి ఆశ్చర్యపరిచింది. మొదటి రోజు భారీ వసూళ్లని రాబట్టి రవితేజ కెరీర్ లోనే భారీ స్థాయి వసూళ్లని రాబట్టిన మరో మూవీగా నిలిచింది.ఏపీలోని ప్రధాన సిటీస్ అయినటువంటి తిరుపతి రాజమండ్రి కాకినాడ ఏలూరు సిటీ విజయవాడ సిటీస్ లలో హౌస్ ఫుల్స్ అవుతూ వస్తోంది. తెలంగాణ లోని సింగిల్ స్క్రీన్ లలోనూ హౌస్ ఫుల్స్ అవుతూ ఇదే జోరుని చూపిస్తూ బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతోంది.ఫస్ట్ రోజు ఏ జోరుని చూపించిందో రెండవ రోజు కూడా అదే కంటిన్యూ చేస్తూ వస్తోంది.

## అందాల రాశి ఇన్ని ఆఫర్లు వద్దనుకుందా..?



ఢిల్లీ భామ రాశి ఖన్నా కెరీర్ మొదలు పెట్టింది హిందీ సినిమాలతోనే అయినా ఆమెని ఆదరించింది మాత్రం సౌత్ ఆడియన్స్ అని చెప్పొచ్చు. ముఖ్యంగా తెలుగు ఆడియన్స్ ఆమెను హీరోయిన్ గా గుర్తింపు ఇచ్చారు. మనం సినిమాలో ఏదో ఒక చిన్న పాత్ర చేసిన ఆమెను అవసరాల శ్రీనివాస్ ఊహలు గుసగుసలాడే సినిమాలో హీరోయిన్ గా చేశాడు. అంతకుముందే మద్రాస్ కేఫ్ సినిమాలో నటించింది రాశి ఖన్నా. కెరీర్ లో ఏ సినిమా సక్సెస్ అవుతుందో ఏ సినిమా ఫెయిల్ అవుతుందో చెప్పడం కష్టం.అయితే ముందు జడ్జ్ చేసి కొన్ని సినిమాల్లో తన పాత్ర నచ్చక చేయనని చెప్పేసిందట రాశి ఖన్నా.విచిత్రం ఏంటంటే అందులో చాలా సినిమాలు హిట్ అయినవి ఉండటమే.. రాశి ఖన్నా వదిలేసిన సినిమాలు కొన్ని హిట్ గా నిలిచాయి. అందులో మారుతి డైరెక్షన్ లో వచ్చిన మహానుభావుడు. శర్వానంద్ హీరోగా చేసిన ఈ సినిమాలో రాశి ఖన్నా పాత్ర నచ్చక సినిమా చేయనందట ఆ ఛాన్స్ మెహ్రీన్ కి వెళ్లింది.ఆమె ఖాతాలో ఒక మంచి హిట్ నిలిచింది. ఇదే కాదు ఎఫ్2 సినిమాలో హనీ పాత్రకి కూడా ముందు రాశి ఖన్నానే అనుకున్నాడట డైరెక్టర్ అనీల్ రావిపుడి. కానీ రాశికి ఆ క్యారెక్టర్ కూడా నచ్చలేదట. అలా అమ్మడు ఆ ఛాన్స్ కూడా వదులుకుంది.రాశి ఖన్నా మిస్ చేసుకున్న సూపర్ హిట్ సినిమాల్లో ఒకటి గీతా గోవిందం. విజయ్ దేవరకొండ రష్మిక జంటగా నటించిన ఆ సినిమా 100 కోట్లని కలెక్ట్ చేసింది. ఆ సినిమాలో రష్మికకు ముందు రాశికి ఆఫర్ వచ్చిందట. కానీ ఆమె వేరే సినిమాలతో బిజీగా ఉ ఒడటం వల్ల గీతా గోవిందం మిస్ చేసుకుందట. అలా రష్మికకు ఓ సూపర్ హిట్ దొరికేసింది. బెల్లంకొండ శ్రీనివాస్ రాక్షసుడు సినిమాలో కూడా అనుపమకు ముందు ఆఫర్ రాశికే రాగా ఆమె ఏవో కారణాల వల్ల కాదన్నదని తెలుస్తుంది.మజిలీ సినిమాలో దివ్యాన్ష కౌశిక్ నటించిన పాత్రకు రాశి ఖన్నాని అడిగారట. కానీ ఆ పాత్ర రాశి ఖన్నా చేయనని చెప్పిందట. తమిళంలో శింబు హీరోగా చేసిన మానాడులో హీరోయిన్ గా కూడా ఆమె ఛాన్స్ మిస్ చేసుకుంది.జయం రవి భూమి సినిమాలో కూడా రాశి చివరి నిమిషంలో క్విట్ అయ్యింది. శర్వానంద్ సిద్ధార్థ్ కలిసి చేసిన మహా సముద్రంలో కూడా రాశి ఖన్నా హీరోయిన్ గా చేయాల్సి ఉన్నా కాదనుకుంది.సూపర్ స్టార్ మహేష్ సర్కారు వారి పాటలో కూడా ముందు రాశి ఖన్నాని అనుకోగా మేకర్స్ మాత్రం కీర్తి సురేష్ ని ఫిక్స్ చేశారట. ఒకవేళ రాశి ఖన్నా మిస్ అయిన ఈ సినిమాలన్ని చేసి ఉంటే ఆమె రేంజ్ వేరే లెవల్లో ఉండేదని మాత్రం చెప్పొచ్చు.

## 100 మందికి బంపర్ ఆఫర్!



'అర్జున్ రెడ్డి'తో టాలీవుడ్ సెన్సేషన్ గా నిలిచిన రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ ఈ ఏడాది 'లైగర్' మూవీతో బాలీవుడ్ లోకి తెరంగేట్రం చేస్తూ పాన్ ఇండియా స్టార్ ల జాబితాలో చేరాలనుకున్నాడు. వెర్సటైల్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ అత్యంత భారీ స్థాయిలో తెరకెక్కిస్తూ కరణ్ జోహార్ చార్మీలతో కలిసి నిర్మించిన ఈ మూవీ దేశ వ్యాప్తంగా భారీ క్రేజ్ ని సొంతం చేసుకుంది. అయితే అనూహ్యంగా ఈ మూవీ భారీ అంచనాల మధ్య విడుదలై ఫస్ట్ డే ఫస్ట్ షోతో డిజాస్టర్ అనిపించుకుంది. ఈ మూవీ ఫలితంతో ఒక్కసారిగా షాక్ కు గురైన విజయ్ దేవరకొండ అప్పటి నుంచి పెద్దగా ఈవెంట్ లలో కనిపించడం లేదు. సోషల్ మీడియాలోనూ యాక్టీవ్ గా కనిపించడం లేదు. ప్రస్తుతం శివ నిర్వాణ డైరెక్షన్ లో సమంతతో కలిసి 'ఖుషీ' మూవీ చేస్తున్నాడు. మైత్రీ మూవీ మేకర్స్ వారు అత్యంత భారీ స్థాయిలో నిర్మిస్తున్నఈ మూవీ షూటింగ్ సామ్ మయోసైటీస్ తో బాధపడుతూ ట్రీటమ్మెంట్ తీసుకుంటున్న కారణంగా గత కొన్ని రోజులుగా వాయిదా పడుతూ వస్తోంది.ఈ ప్రాజెక్ట్ ఎప్పుడెప్పుడు మొదలవుతుందా? .. ఎప్పుడెప్పుడు థియేటర్లలోకి వస్తుందా? అని విజయ్ దేవరకొండ అభిమానులు ఆశగా ఎదురు చూస్తున్నారు. విజయ్ దేవరకొండ కూడా ఈ మూవీని పూర్తి చేసి గౌతమ్ తిన్ననూరి ప్రాజెక్ట్ పట్టాలెక్కించాలని ప్లాన్ చేసుకుంటున్నాడు.ఇదిలా వుంటే తాజాగా క్రిస్మస్ సందర్భంగా సోషల్ మీడియా వేదికగా విజయ్ దేవరకొండ షేర్ చేసిన పోస్ట్ ప్రస్తుతం నెట్టింట వైరల్ గా మారింది.2018 నుంచి విజయ్ దేవరకొండ 'దేవరసాంటా' పేరుతో క్రిస్మస్ సందర్భంగా అభిమానులని సర్ ప్రైజ్ చేస్తూ వస్తున్నాడు. ఈ ఏడాది కూడా క్రిస్మస్ కి అభిమానులకు

## ప్రభాస్ సలార్‌పై క్రేజీ రూమర్స్




ఈ మధ్య ప్రతీ క్రేజీ సీక్వెల్ పై రూమర్స్ వినిపిస్తున్నాయి. బ్లాక్ బస్టర్ హిట్ మూవీకి సీక్వెల్ గా తెరకెక్కిన సినిమాలు చాలా వరకు ఈ మధ్య పార్ట్ 1 కి మించి సీక్వెల్స్ బ్లాక్ బస్టర్ హిట్ లుగా నిలిచి బాక్సాఫీస్ వద్ద దేశ వ్యాప్తంగా ఊహకందని స్థాయిలో విజయాల్ని సొంతం చేసుకున్నాయి. దీంతో వీటిల్లో కొన్నింటికి సీక్వెల్స్ చేయాలని మేకర్స్ ప్రయత్నాలు మొదలు పెట్టారు. ఈ నేపథ్యంలో పలు క్రేజీ హిట్ లకు మేకింగ్ లో వున్న ప్రాజెక్ట్ లకు కూడా సీక్వెల్స్ రానున్నాయంటూ ప్రచారం మొదలైంది.ఇందులో పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ సలార్ కూడా వుంటుందగా ప్రాచరం జరుగుతోంది. ఈ ప్రచారానికి ఆజ్యం పోస్తూ రీసెంట్ గా మేకర్స్ సీక్వెల్స్ ని నిర్మించే ఆలోచనలో వున్నామంటూ ప్రకటించారు. అయితే ఈ ప్రకటనలో ఎక్కడా ఏ సినిమాకు సీక్వెల్ చేయబోతున్నాం?.. ఎప్పుడు మొదలు పెడతాం అనే విషయాల్ని హోంబలే ఫిలింస్ మేకర్ విజయ్ కిరగందూర్ వెల్లడించలేదు.కానీ నెట్టింట మాత్రం ప్రభాస్ నటిస్తున్న సలార్ విషయంలో క్రేజీ రూమర్ ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. గత కొంత కాలంగా ఈ మూవీకి సీక్వెల్ ని ప్రశాంత్ నీల్ చేస్తున్నాడని ఒకేసారి రెండు భాగాలకు సంబంధించిన షూటింగ్ జరుగుతోందని సైలెంట్ గా పార్ట్ 2 ని కూడా పూర్తి చేస్తున్నాడని బాహుబలి కేజీఎఫ్ 2 తరహాలో సలార్ పార్ట్ 1 పార్ట్ 2 లని బ్యాక్ టు బ్యాక్ రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నాడని ప్రచారం జరుగుతోంది.అయితే ఆ ప్రచారం కాస్తా తాజాగా మరీ హద్దులు దాటేసింది. ఒకటికి మించి సలార్ నుంచి సీక్వెల్స్ రానున్నాయని కేజీఎఫ్ మల్టీవర్స్ లో భాగంగా ఈ మూవీని ప్రశాంత్ నీల్ తెరకెక్కిస్తున్నాడని ప్రచారం జరుగుతోంది. దీంతో ప్రభాస్ ఫ్యాన్స్ కన్ఫ్యూజన్ కు గురవుతున్నారట. ప్రస్తుతం సలార్ సీక్వెల్స్ పై నెట్టింట జోరుగా ప్రచారం జరుగుతోంది.

## శ్రీవల్లి ట్రోలర్స్ కి స్టఫ్ ఇచ్చేస్తోందా?



'పుష్ప'తో కన్నడ సోయగం రష్మిక మందన్న పాన్ ఇండియా వైడ్ గా పాపులారిటీని సొంతం చేసుకుని క్రేజీ హీరోయిన్ అనిపించుకుంటోంది. నేషనల్ క్రష్ గా కుర్ర హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్న రష్మికని మాత్రం కన్నడ ప్రేక్షకులు ప్రతీ చిన్న విషయానికి టార్గెట్ చేస్తూ నెట్టింట రచ్చ చేస్తున్నారు. కన్నడ డైరెక్టర్ హీరో రక్షిత్ శెట్టితో ఎంగేజ్ మెంట్ ని రద్దు చేసుకున్న క్షణం నుంచి రష్మిక కన్నడ ప్రేక్షకులకు టార్గెట్ గా మారింది.సినిమా సినిమాకు మరో స్థాయికి చేరుకుంటూ స్టార్ డమ్ పాన్ ఇండియా వైడ్ గా సొంతం చేసుకుంటూ తన హవాని కొనసాగిస్తోంది. ఇదే ఏడాది బాలీవుడ్ కు పరిచయమైన రష్మిక బ్యాక్ టు బ్యాక్ అక్కడ మూడు క్రేజీ ప్రాజెక్ట్ లలో నటించింది. బ్యాడ్ లక్ ఏంటంటే రష్మిక నటించిన ప్రతీ హిందీ మూవీ థియేటర్లోకి రాకుండా డైరెక్ట్ గా ఓటీటీల్లోనే విడుదలవుతున్నాయి. ఇదిలా వుంటే 'కాంతార' రిలీజ్ టైమ్ లో ట్రోలర్స్ కి అడ్డంగా బుక్కైన రష్మిక ట్రోలింగ్ కు గురైంది.రిషబ్ శెట్టి నటించి రూపొందించిన 'కాంతార' మూవీపై రష్మిక ఇంత వరకు స్పందించడం లేదేంటని తనని టార్గెట్ చేస్తూ కన్నడ ప్రేక్షకులు ట్రోల్ చేయడం మొదలు పెట్టారు. తనని కన్నడ ఇండస్ట్రీ నుంచి బ్యాన్ చేయాల్సిందేనని నెట్టింట జోరుగా ప్రచారం చేశారు.దీంతో 'కాంతార' వివాదంపై రష్మిక వివరణ ఇవ్వాల్సి వచ్చింది. తాను 'కాంతార' మూవీని ఆలస్యంగా చూశానని ఆ తరువాత మేకర్స్ కి మెసేజ్ కూడా చేశానని చెప్పుకొచ్చింది.




Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com